నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
ఆదివారం
30-6-2024
పేజీలు 5
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



ఏపీఎల్ సీజన్ - 3 ట్రోఫీ ఆవిష్కరణ

- వైజాగ్‌లో రేపటి నుంచి మ్యాచ్‌లు ప్రారంభం -అందరికీ ఉచిత ప్రవేశం

విశాఖపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ ఆదివారం నుంచి వైజాగ్‌లోని డా. వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రారంభం కానుంది. మొత్తంగా మిగతా 2లో

స్పీకర్ పదవీ స్థానానికి గౌరవం పెరిగేలా పని చేస్తా

-బాధ్యతల చేపట్టిన తర్వాత తొలిసారి విశాఖ వచ్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు -విశాఖపట్టణం విమానాశ్రయంలో ఆత్మీయ స్వాగతం పలికిన నేతలు, అధికారులు

విశాఖపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: స్పీకర్ పదవీ స్థానానికి మరింత గౌరవం పెరిగేలా పని చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. అతి చిన్న వయసులో ఎన్టీఆర్ మంత్రి పదవి ఇచ్చారని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు స్పీకర్ పదవి ద్వారా అత్యున్నత గౌరవం ఇచ్చి ప్రధాన బాధ్యతలు అప్పగించారన్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పరిమితులకు లోబడి హుందాగా పని మిగతా 2లో

ఇంటింటికి పెన్షన్ల పంపిణీకి రంగం సిద్ధం

-వాలంటీర్ల వ్యవస్థపై తేలని సందిగ్ధతసచివాలయం సిబ్బంది ద్వారానే నగదు పంపిణీ -1వ తేదీనే ఇస్తామంటూ లబ్ధిదారులకు ఫోన్లు

సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం

ఇంటింటికి పెన్షన్ల పంపిణీకి రంగం సిద్ధమైం. కూటమి ప్రభుత్వం అనుకున్న రీతినే నేరుగా లబ్ధిదారులకు నగదు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుం. ఈ మేరకు శనివారం బ్యాంకుల నుంచి నగదును డ్రా చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు ఫోన్లు చేసి ఒకటవ తేదీన తెల్లవారు 6 నుంచి ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేస్తామని సమాచారం అంచారు. వాస్తవానికి గడచిన మూడు నెలలకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మూడు వేల రూపాయలు, పెంచిన వెయ్యిరూపాయలతో కలిపి మొత్తం ఏడువేల రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్టు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిం. దీనికి సంబంధించి ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎంత మం లబ్ధిదారులు వున్నారు, ఎంత మేరకు మొత్తం అవసరం అనే విషయంపై జిల్లా మిగతా 2లో

మీ క్రమ శిక్షణ, అంకిత భావమే ఇతర ఉద్యోగులకు స్ఫూర్తి

ఆత్మీయ లివీడ్కోలు సభలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక

2 లో

రూ. 212 కోట్ల ఎన్టీఆర్ భరోసా

-రూ.4వేలకు పెంచుతూ సీఎం తొలి సంతకం -జిల్లాలో 3,19,702 మందికి లబ్ది -జూలై 1 నుంచి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

శ్రీకాకుళం, జూన్ 29, మేజర్‌న్యూస్: సమాజంలోని పేద, బడుగు,బలహీన వర్గాల కష్టాలను, ముఖ్యంగా వృద్ధులు, బలహీనులు, వితంతువులు, వైకల్యం ఉన్నవారి బాధలను తొలగించడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు పింఛన్ అనేది ఒక ప్రధాన సంక్షేమ చర్య. ఈ పింఛన్ మొత్తాన్ని రూ.4వేలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలి సంతకం చేయడంతో శ్రీకాకుళం జిల్లాలోని సామాజిక పింఛన్ దారుల్లో హర్షాతి రేకాలు వ్యక్తమయ్యాయి. పెంచిన పింఛన్ ను వచ్చే నెల ఒకటో తేదీ సోమవారం నుంచి పంపిణీ చేసేందుకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను పెంచుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతూనే సంతకం చేసారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు ముందుగా ప్రకటించిన అదనపు మొత్తం రూ.1000 చొప్పున రూ.3వేలు, జూలై నెల రూ.4వేలు కలిపి మొత్తంగా రూ.7000 జూలై 1న పంపిణీ దిశగా కసరత్తు పూర్తి చేశారు. జిల్లాలో 15 కేటగిరిలకు చెందిన వృద్ధులు,వితంతువులు,కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలకు సామాజిక భద్రత పెన్షన్‌ల మొత్తాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మత్స్యకారులు, ఏఆర్టీ (పిఎల్హెచ్ఐవి) వ్యక్తులు, సాంప్రదాయ చెప్పులు కుట్టేవారు, లింగమార్పిడి, డప్పు కళాకారులు, కళాకారులకు పెన్షన్లు నెలకు రూ. 4వేలు , దివ్యాంగులు, బహుళ వైకల్య కుష్ఠు వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.6వేలు, పూర్తిగా వికలాంగులకు రూ. నెలకు రూ. 10వేలు , దీర్ఘకాలిక వ్యాధులు అనగా ద్వైపాక్షిక ఎలిఫెంటియాసిస్-గ్రేడ్ 4, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి, ప్రభుత్వ మరియు నెట్‌వర్క్ ఆసుపత్రులలో డయాలసిస్ చేయించుకుంటున్న వారికి నెలకు రూ.10వేలు పెంచిన పెన్షన్‌ల స్కేల్‌ను జూలై 2024 నుండి చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక పూర్తి చేసింది. తాజాగా ఈ పంపిణీ పైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. నూతన ఫించన్ పాసు పుస్తకాలనూ నగదుతో పాటు అందించాలని నిర్దేశించారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

ఎన్టీఆర్ భరోసా పింఛను కింద జిల్లాలోని అన్ని విభాగాలకు సంబంధించి 3,19,702 మంది లబ్ధిదారులకు రూ.212.07 కోట్ల మిగతా 2లో

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

- రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలి - జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం బ్యూరో, జూన్ 29, మేజర్‌న్యూస్: మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టేందుకు అన్నిరకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. స్థాయి సంఘ సమావేశాలు జెడ్‌పి సమావేశ మందిరంలో శనివారం జరిగాయి. 1,2,3,4,7వ స్థాయి సంఘ సమావేశాలు జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు అధ్యక్షతన, 5వ స్థాయి సంఘ సమావేశం ఆ సంఘ ఛైర్‌పర్సన్ ఎస్.శాంతకుమారి అధ్యక్షతన, 6వ స్థాయి సంఘ సమావేశం ఛైర్మన్ కొరజన్ని సింహాచలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించి, నిర్ణయాలు తీసుకున్నారు. ముందుగా వైద్యారోగ్యశాఖపై సమీక్షలో భాగంగా సీజనల్ వ్యాధులను అరికట్టడానికి తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై చర్చ జరిగింది. సాధారణంగా ఏ ప్రాంతంలో ఎక్కువగా సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయో, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు ఆదేశించారు. ముఖ్యంగా మలేరియా వ్యాప్తి చెందే గిరిజన ప్రాంతాల్లో దోమల నివారణా చర్యలను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించి, కాలువల్లో మరుగునీరు లేకుండా చూడాలని, దోమల నివారణా మందులు పిచికారీ చేయడంతోపాటు, ఫాగింగ్ చేపట్టాలని, చెరువులు, మురికిగుంటల్లో గంబూషియా చేప పిల్లలను వేయాలని సూచించారు. అల్లూరి జిల్లాలోని అనంతగిరి మండలంలో ఎక్కువగా మలేరియా ఉందని, ఆ ప్రాంత అధికారులను కూడా అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చూడాలని, ప్లేట్‌లెట్స్‌ను కూడా అందుబాటులో ఉంచాలని చెప్పారు. బాడంగి, గజపతినగరం, మక్కువ జెడ్‌పిటిసి సభ్యులు తమ ప్రాంతంలోని సమస్యలను వివరించారు. వర్షాలు సక్రమంగా కురుస్తున్నందున, రైతులు విత్తనాలకు, ఎరువులకు ఇబ్బంది పడకుండా చూడాలని వ్యవసాయశాఖాధికారులను ఛైర్మన్ ఆదేశించారు. ముందుగానే విత్తనాలు, ఎరువులను తరలించి, ఆర్‌బికెల్లో, గోదాముల్లో రైతులకు పంపిణీ చేసేందుకు వీలుగా మిగతా 2లో

జీవీఎంసీలో 78 మంది ఉద్యోగ విరమణ

- శేష జీవితాన్ని ఆనందదాయకంగా గడపండి :జీవీఎంసీ అదనపు కమిషనరు డా.వై.శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో నేడు 78 మంది అధికారులు, ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందారని, జివిఎంసి చరిత్రలోనే ఇది ప్రప్రథమని, ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరని, అలాగే ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని మిగతా 2లో

విలువైన భూమిలు ఆక్రమణ

-ఎర్ర చెరువు వరద కాలువ ఆక్రమణ పరిశీలించిన పలాస టీడీపీ నేతలు -జేసీబీ తీసుకొస్తానన్న మాజీ మంత్రి ఎక్కడ?

పలాస/మందస, జూన్ 29, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస మాజీ మంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యల దృష్ట్యా టీడీపీ నాయకులు సవాల్ విసిరారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా చోటుచేసుకున్న భూ మిగతా 2లో

శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్న

అనకాపల్లి, జూన్ 29, మేజర్‌న్యూస్: స్పీకర్ పదవీ స్థానానికి ఎన్నికైన తదుపరి మొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ లతో కలిసి శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్నారు ఈయనకు ఆలయ అధికారులు వేద పండితుల ఆశీర్వచనాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు ముందుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం స్పీకర్ కు వేద పండితులు ఆశీర్వ చనం పలికారు అనంతరం నూత నంగా నిర్మిస్తున్న ఆలయ గర్భగుడి తో పాటు గుడి పరిసరాలను పరి శీలించి నిర్మాణ పనులపై వివ రాలను అధికారులను అడిగి మిగతా 2లో

వదిలేది లేదు

-వీసీ ప్రసాదరెడ్డికి శిక్ష తప్పదుఆయనకు సహకరించిన వాళ్లనీ బాధ్యుల్ని చేస్తాం -ఆంధ్ర విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకువస్తాం -ప్రసాదరెడ్డికి కూటమి నేతల ఆల్టిమేటం

సూర్య ప్రతినిధి, విశాఖపట్నం

వంద సంవత్సరాల చరిత్ర కగిన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని భ్రష్ట పట్టించారని కూటమి నేతలు ఆరోపించారు. శనివారం ఉదయం ఏయూకి చేరుకున్న ఎంపి సీఎం రమేష్, మాజీ మంత్రి, భీమి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ యాదవ్‌తోపాటు పలువురు కూటమి నేతలు ఏయూ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన అనంతరం సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. దేవాలయం లాంటి ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఫక్తు రాజకీయ కేంద్రంగా మార్చి అప్రతిష్టపాలు చేశారని ఆరోపిస్తూ మాజీ వైస్ ఛాన్సలర్ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిపై కూటమి ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. తక్షణమే విచారణ జరిపి శిక్షించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. రాజీనామా చేసినంత మాత్రాన ప్రసాదరెడ్డితో పాటు ఆయన అరాచకాల్లో భాగస్వామ్యులైన వాళ్లని ఎవరినీ వదిలిపెట్టే మిగతా 2లో

లంకెల చెరువు అక్రమ లింకులు తీయండి

-వరహాల గడ్డగట్టు ఆక్రమణ కట్టడాలు కొట్టివేత -కబ్జా కారులు ఎంతటి వారైనా ఉపేక్షించకండి -ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆదేశం

పార్వతీపురం, జూన్ 29, మేజర్‌న్యూస్: చెరువులు, బందలు, గడ్డ గట్టు ప్రాంతాలు, ఖాళీగా ఉన్న రెవెన్యూ స్థలాలు ఇలా ఒకటేంటి ఎక్కడ కనిపిస్తే అక్కడ భూ కబ్జాదారులు అక్రమ ఆక్రమణలు చేసుకొని అదేదో పర్యావరణ పరి రక్షణకు తామే సమిధులమంటూ చేసిన భూ కబ్జాలను కప్పిపుచ్చుకునే దురుద్దేశంతో గత ఐదేళ్లలో ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలాలను కొత్తగా ఏర్పడిన యంత్రాంగం వెలుగులోకి తీసుకువచ్చి కబ్జా కోరల నుండి ప్రభుత్వ భూములను ఆస్తులను రక్షించే పనిలో పడ్డారు. ముఖ్యంగా పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బొనెల విజయచంద్ర పదవి బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుండి ఆ దిశగా అడుగులు వేయటం అధికారులను దిశ నిర్దేశం చేస్తూ పరుగులు పెట్టించడంతో నియోజకవర్గ ప్రజల్లో ఆయన పనితీరు పట్ల ఎన్నో ఆశలు చిగురిస్తున్నాయి. ఇంతవరకు గత పాలకుల అండదండలతో అధికారుల చేతివాటం సహాయ సహకారాల జరిమిలా ఎన్నో కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలు చెరువులు కాలువ గట్టు ప్రాంతాలు అన్యాక్రాంతం కాగా వాటన్నింటినీ వెలికి తీసి ప్రభుత్వ పరం చేయడానికి ప్రయత్నిస్తున్న మిగతా 2లో

మీ క్రమ శిక్షణ, అంకిత భావమే ఇతర ఉద్యోగులకు స్ఫూర్తి

విజయనగరం క్రైమ్, జూన్ 29, మేజర్‌న్యూస్: సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో బాధ్యతాయుతంగా ఎంతో క్రమ శిక్షణతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన (1) బొబ్బిలి ఎస్ఐ చదలవాడ సత్యన్నారాయణ (2) బొబ్బిలి ట్రాఫిక్ ఎస్ఐ వి.బి.రామకృష్ణారావు (3) స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ ఎస్. షణ్ముఖరావు (4) కమ్యునికేషన్ ఎస్.ఐ ఆర్.సత్యం (5) పోలీసు కంట్రోల్ రూం ఎఎస్ఐ షేక్ జిలానీ (6) పోలీసు కంట్రోల్ రూం ఎఎస్ఐ పి.అరుణకుమారి (7) కొత్తవలస ఎస్ఐ పి.రాజులు (8) స్పెషల్ బ్రాంచ్ ఎఎస్ఐ నాగరాజు (9) ఎఆర్ హెచ్.సి. ఎ. వీరభద్ర రాయుడు (10) పోలీసు కంట్రోల్ రూం కానిస్టేబుల్ ఎం. పైడిరాజులకు జిల్లా పోలీసుశాఖ తరుపున జిల్లా ఎస్పీశ్రీమతి ఎం. దీపిక జిల్లా పోలీసు కార్యాలయంలో తే. 30-06-2024 ది, శనివారం నాడు ఘనంగా "ఆత్మీయవీడ్కోలు" పలికారు. ఈ "ఆత్మీయ వీడ్కోలు" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ ఎం. దీపిక, ఐపిఎస్., మాట్లాడుతూ - ఎస్ఐలు చదలవాడ సత్యన్నారాయణ, వి.బి. రామకృష్ణారావు, ఎస్. షణ్ముఖరావు, ఆర్.సత్యం, ఎఎస్ఐలు షేక్ జిలానీ, పి. అరుణ కుమారి, పి.రాజులు, ఎస్.నాగరాజు, ఎఆర్ హెచ్.సి. ఎ.వీరభద్ర రాయుడు మరియు కానిస్టేబుల్ ఎం. పైడిరాజులు పోలీసుశాఖకు సుదీర్ఘ కాలం నిస్వార్థంగా సేవలందించి, పోలీసుశాఖకు మంచి పేరు తీసుకువచ్చారన్నారు. విధి నిర్వహణలో వారి చూపిన క్రమ శిక్షణ, అంకిత భావమే వారిని పోలీసుశాఖలో ఉన్నతంగా నిలిపిందని, ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలిచిందని, పోలీసుశాఖకు వారు అందించిన సేవలను కొనియాడారు. ఉద్యోగ విరమణ అవుతున్న పోలీసు అధికారులు, సిబ్బంది వారి విధులను సక్రమంగా నిర్వహించడంతోపాటు, వారి పిల్లలను ఉన్నతంగా చదివించి, తమ కాళ్ళపై వారు నిలబడే విధంగా చేసారన్నారు. ఉద్యోగ విరమణ తరువాత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, కుటుంబంతో కొంత సమయాన్ని గడిపే విధంగా చూసుకోవాలని, సమాజానికి మంచి చేసేందుకు కృషి చెయ్యాల్సిందిగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక సూచించారు. అనంతరం, ఉద్యోగ విరమణ చేసిన ఎస్-ఎస్ఐలు చదలవాడ సత్యన్నారాయణ, వి.బి.రామకృష్ణారావు,ఎస్.షణ్ముఖరావు, ఆర్.సత్యం, ఎఎస్ ఐలు షేక్ జిలానీ, పి.అరుణకుమారి, పి. రాజులు, ఎస్.నాగరాజు, ఎఆర్ హెచ్.సి. వీరభద్ర రాయుడు మరియు కానిస్టేబుల్ ఎం. పైడిరాజు ల దంపతులను పోలీసుశాఖ తరుపున జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక సాలువలు, పూలమాలలు, పండ్లు, గిఫ్ట్, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి, "ఆత్మీయ వీడ్కోలు" పలికారు. అదే విధంగా జిల్లా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరుపున జిల్లా ఎస్పీ జ్ఞాపికలను, చెట్లను అందజేసారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు వారి సర్వీసులో సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుశాఖ తరుపున ఎస్పీగారు తమకు "ఆత్మీయ వీడ్కోలు" ను పలకడం, సన్మానించడం తమ జీవితంలో ఎన్నటికీ మరువలేమని జిల్లా అదనపు ఎస్పీ గార్కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) అస్మా ఫర్హీన్, డిఎస్పీ యూనివర్స్, ఎస్బీ సిఐలు కె.కె.వి.విజయనాథ్, ఇ.నర్సింహమూర్తి, డిసిఆర్‌బి సిఐ జె. మురళి, కంట్రోల్ రూమ్ సిఐ రాజశేఖర్ రావు, ఆర్ఎస్ఐలు గోపాలనాయుడు, భగవాన్, రమేష్ కుమార్, ఆర్ఎస్ఐలు సూర్యనారాయణ, రామారావు, ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

వదిలేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

సమస్యే లేదని వెల్లడించారు. పవిత్రమైన ఆచార్య వృత్తిలో ఉంటూ వైసీపీ కార్యకర్తగా జగన్మోహన్ రెడ్డి చెప్పింది చెప్పినట్టు అమలు చేసి, విశ్వవిద్యాలయాన్ని వైసీపీ ఆఫీసు గా మార్చేశారని విమర్శించారు. రూ. 100 కోట్ల నిధులను దుర్వినియోగం చేశారని, అర్హత లేకపోయినా నచ్చిన వాళ్లకి వందల సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చి పునరావాస కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రీ రీవేల్యుయేషన్ విధానం ప్రవేశపెట్టి వైసీపీ పార్టీ వ్యక్తులకు పీజీ పట్టాలు ఇచ్చారని తెలిపారు. ఏయూ నుంచే వైసీపీ జెండాలు, నగదు పంపిణీ జరిగిందన్నారు. సిబ్బంని, విద్యార్థులను ప్రసాదరెడ్డి వేధించారని, భద్రత పేరుతో ఎవరూ రాకుండా కట్టడి చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో ఏయూలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి పూర్వ వైభవం తీసుకువస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎయూలో కోలాహల వాతావరణం నెలకొం. మాజీ వీసీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధానంగా భారత దేశంలో పేరున్న యూనివర్సిటీల్లో ఆంధ్రా యూనివర్సిటీ ఒకటని గుర్తు చేశారు.

ఇలాంటి విద్యా సంస్థల్లో గాంధీ విగ్రహం పక్కనే స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏ విధంగా నెలకొల్పారని నిలదీశారు. ఇప్పటికిప్పుడు రాజీనామా చేసేస్తే ప్రసాద్‌రెడ్డిని ఏవిధంగా వదిలేస్తామని కూటమి నేతలు వ్యాఖ్యానించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రసాద్‌రెడ్డిని వదిలిపెట్టేది లేదన్నారు. శనివారం తాము వస్తామని ముందుగా తెలుసుకున్న ప్రసాద్‌రెడ్డి హడావుడిగా రాజీనామా చేసి పరారయ్యారని దుయ్యపట్టారు. ఇటు ఉద్యోగులకు, విద్యార్థులకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రసాద్‌రెడ్డి అతని కార్యాలయం చుట్టూ ఎవరినీ రానీయకుండా పెన్షింగ్ వేసుకున్నారంటే అక్కడ ఎన్ని అక్రమాలు జరిగాయో చెప్పకనే తెలుస్తోందని కూటమి నేతలు తీవ్రంగా ఆరోపించారు.

లంకెల చెరువు అక్రమ లింకులు తీయండి

(మొదటి పేజీ తరువాయి)

శుభసంకేతాలు కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం పనిలో పనిగా పార్వతీపురం మండలం బాలగోడబ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్20 లో ఉన్నటువంటి లంకెల చెరువు విస్తీర్ణం 50 ఎకరాల పైబడి రికార్డుల్లో ఉండగా ప్రస్తుత వాస్తవ పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించారు. చెరువు ప్రస్తుతం ఉన్న విస్తీర్ణం అందులో ఏ మేరకు ఆక్రమణదారుల చేతిలో ఉంది ఎంతవరకు ప్రభుత్వ ఆధీనంలో ఉంది ఆక్రమించుకున్న చెరువు భాగంలో ఏ ఏ కట్టడాలు చోటుచేసుకున్నాయి వాటి పత్రాలు నిర్మాణాలు చేపట్టిన యజమానుల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి పొందుపరచాలని రెవెన్యూ అధికారులను సర్వే సిబ్బందిని ఆదేశించారు. స్వయానా ఎమ్మెల్యే టిడిపి నాయకులు జనసేన శ్రేణులు లంకెల చెరువు భూగర్భ ప్రాంతానికి చేరుకొని క్షేత్రస్థాయి పరిశీలన చేయడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు హర్షాతిరేకాన్ని వ్యక్తం చేస్తూ ప్రాంతంలో జరిగాయని ఇప్పటికైనా వాటిని రక్షించి నాయకులు నిజాయితీని నిరూపించుకోవాలని ఎమ్మెల్యే చొరవతో అధికారుల్లో కదలిక రావడం అర్థించదగ్గ పరిణామం అధికారులు కూడా పాలకులకు మంచి పేరు వచ్చే విధంగా చిత్తశుద్ధితో ముందుకు పోవాలని బోనెల ఆధ్వర్యంలో అంత సజావుగా సాగే పరిస్థితి కనిపిస్తుందని ప్రజలు అనుకోవడం గమనార్హం.

వరహాల గడ్డ గట్టు ఆక్రమణ తొలగింపు...

పది రోజుల క్రితం ఎమ్మెల్యేగా ఎంపికైన తర్వాత మొదటిసారిగా పార్వతిపురం పట్టణం ప్రాంతంలోని వలహాల గడ్డగట్టు ఆక్రమణ లకు గురైందన్న విషయాన్ని తెలుసుకొనిమున్సిపల్ రెవిన్యూ సిబ్బంది సర్వే అధికారులు కమిషనర్ తో కలిసి యాత్ర స్థాయి పరిశీలన చేసి అప్పట్లోనే పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు ద్వారపురెడ్డి రామ్మోహన్రావు ప్రబంధ హస్తాలలో వరహాలు గడ్డ గట్టు ప్రాంతం ఆక్రమించబడిందని నిర్ధారణకు వచ్చి ఆ వెన్న వెంటనే సంబంధిత అధికారులకు రికార్డుల ప్రకారం పూర్తిస్థాయిలో సర్వేలు జరిపి ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫలితంగా ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ రెవెన్యూ అధికారులు సర్వే సిబ్బంది రికార్డులు పరిశీలించి గడ్డకట్టులో అక్రమ కట్టడాలు ఉన్న విషయాన్ని గుర్తించి శనివారం జెసిబి తో కూల్చివేయడం కనిపించింది. ఇదంతా భూ కబ్జాదారులకు ఎమ్మెల్యే నుండి ఓ అల్టిమేట్ గా ప్రజలు భావించడం గమనార్హం. పై కార్యక్రమం లో ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ ఇన్స్పెక్టర్ సర్వే సిబ్బంది రెవెన్యూ సిబ్బంది లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు బార్నాల సీతారాం కౌన్సిలర్ సభ్యులు కోరాడ నారాయణరావు కోదాడ మధు బోను చంద్రమౌళి జాగాన రవికుమార్ జనసేన నాయకులు తదితరులు ఉన్నారు.

ఏపీఎల్ సీజన్ - 3 ట్రోఫీ ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

19 మ్యాచ్‌లు జరగనున్నాయి. మ్యాచ్‌లు జూలై 13న ముగియనున్నాయి. ఇందులో భాగంగానే శనివారం వైజాగ్‌లోని ఓ హోటల్‌లో ఏపీఎల్ ట్రోఫీతో పాటు జెర్సీని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ చెన్నై, కర్ణాటకతో పాటు మరో రాష్ట్రంలో మాత్రమే స్థానిక ప్రీమియర్ లీగ్ లు ఉండేవి, ఆ తర్వాత ఆంధ్రలో ఏపీఎల్‌ను ప్రారంభించాము. ఏపీఎల్ అనుమతుల విషయంలో బీసీసీఐ ఎంతో సహకరించింది. గడిచిన 70 ఏళ్లు గా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పేరు ప్రఖ్యాతలు మరింత పెంచేలా ఈ లీగ్ నిర్వహిస్తున్నాం. స్థానిక క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం గా ఈ లీగ్ నిర్వహిస్తున్నాం. గతంలో ఏపీఎల్ లో ప్రాతినిధ్యం వహించిన కె.ఎస్.భరత్, ఎన్. నితీష్ కుమార్ రెడ్డి, రిక్కి భుయ్, షేక్ రషీద్, పృథ్వీరాజ్, హరి శంకర్ రెడ్డి, అదేవిధంగా విమెన్ లీగ్ నుంచి స్నేహ దీప్తి, షబ్నం ఐపీఎల్ కి ప్రాతినిధ్యం వహించారు. అదేవిధంగా ఏపీలో ఆడుతున్న క్రీడాకారులంతా ఏపీఎల్ ను వేదికగా చేసుకుని మరింత పెద్ద స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. మ్యాచ్‌ను తిలకించేందుకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థులతో పాటు క్రికెట్ అభిమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏసీఏ అత్యాధునిక సదుపాయాలు..

వైజాగ్ వారియర్స్ కెప్టెన్ కె.ఎస్.భరత్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అత్యాధునిక, మౌలిక వసతులు కల్పిస్తోందని అన్నారు. ప్రతి జట్టు అనుభవజ్ఞులైన, వర్ధమాన క్రీడాకారులతో కలిసి ఉంటుందని, క్రీడాకారులందరూ ట్రోఫీ గెలుచుకునేందుకు తీవ్రంగా పోటీ పడతారని అన్నారు. ఏసీఏ నిర్వహిస్తున్న ఏపీఎల్ టోర్నమెంట్ యొక్క సమర్థవంతమైన నిర్వహణతో ఈ మ్యాచ్‌లు ప్రేక్షకులకు మరపురాని అనుభూతిని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు వి.మురళీ మోహన్, డి.ఆస్కార్ వినోద్, అపెక్స్ కౌన్సిల్ మెంబర్ ఎన్. గీత, రాయలసీమ కింగ్స్, కోస్టల్ రైడర్స్, ఉత్తరాంధ్ర లయన్స్, గోదావరి టైటాన్స్, జెజవాడ టైగర్స్, వైజాగ్ వారియర్స్ జట్ల ఫ్రాంచైర్లు, కెప్టెన్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యక్ష ప్రసారం..

ఏపీఎల్ సీజన్-3 మ్యాచ్‌లను స్టార్ స్పోర్ట్ తెలుగు, స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్‌లో ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది. తద్వారా దాదాపు 2 కోట్ల మంది వీక్షిస్తారని అంచనా వేశాము.

ముఖ్య అతిథిగా క్రీడల శాఖ మంత్రి

ఆదివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న ఏపీఎల్ సీజన్ -3 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్రీడలు, యువజన సర్వీసులు, రవాణా శాఖమంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి, గౌరవ అతిథులుగా విశాఖపట్నం, విజయవాడ ఎంపీలు శ్రీభరత్, కేశినేని శివనాథ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం నగర మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణుకుమార్‌రాజు, పి.గణబాబు, సీహెచ్ వంశీకృష్ణయాదవ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హాజరుకానున్నారు. అదేవిధంగా ప్రత్యేక ఆహ్వానితులుగా విశాఖపట్నం ఇన్‌చార్జి కలెక్టర్ కె.మయూర్ అశోక్, విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, ఆహ్వానితులుగా ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ మాంఛో ఫెర్రర్, ఏసీఏ అధ్యక్షులు పి.శరత్‌చంద్రారెడ్డి, ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి హాజరు కానున్నారు. ముఖ్య అతిథులు టీమ్ సభ్యులను పరిచయం చేసుకున్న తర్వాత టాస్ వేస్తారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది.

ఇంటింటికి పెన్షన్ల పంపిణీకి రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించినట్టు తెలిసిం. ముఖ్యంగా వాలంటీర్ల వ్యవస్థకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో ఏ విధంగా నగదును పంపిణీ చేయాలనే విషయంపై ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో సంబంధిత మంత్రులు చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే ఎంత మం సచివాలయ సిబ్బంది ఉన్నారు అనే విషయంపై ఆరా తీసిన ప్రభుత్వం అవసరం అయితే కలెక్టరేట్ ఉద్యోగులను కూడా రంగంలోకి ంపి ఒకటవ తేదీనే అందరి లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్ళి నగదు పంపిణీ చేసే విధంగా చర్యలు షురూ చేశారు. గతంలో ఒక్కో వాలంటీర్ 50 ఇళ్ళను పరిధిలో తీసుకుని నేరుగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సేవలంంచేవారు. అయితే యాభై ఇళ్ళకు సంబంధించి వాలంటీర్లు పెన్షన్ల పంపిణీ విషయంలో ఎన్ని కుటుంబాల్లో లబ్ధిదారులు ఉన్నారనే విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండేవారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో ఆ పరిస్థితి లేకపోవడంతో సచివాలయ సిబ్బం గడచిన రెండు రోజులుగా లబ్ధిదారులకు ఫోన్లు చేసి అవసరమైన మేరకు తెలియని సమాచారాన్ని సేకరించారు. ఇందులోభాగంగానే ఒక్క సచివాలయ సిబ్బంది కనీసం వంద ఇళ్ళను లక్ష్యంగా చేసుకుని పెన్షన్ల నగదును పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రతిపక్షాలు బురద జల్లని విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడంతో విపక్షాలు కూడా ఈ విషయంపై నోరుమెదపలేని పరిస్థితి నెలకొం. కూటమి ప్రభుత్వం ముందుగా ఇచ్చిన హామీ మేరకే పథకాల పంపిణీకి సంబంధించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోం.

లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

విశాఖపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ల ద్వారా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని, ఇలాంటి వేదికలను కక్షిదారులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ పేర్కొన్నారు. బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు గాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిత్యం పని చేస్తోందని గుర్తు చేశారు. జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ వద్ద శనివారం ఉదయం జరిగింది. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలన్నదే న్యాయ వ్యవస్థ అంతిమ లక్ష్యమని, ఆ దిశగా న్యాయమూర్తులు సేవలందిస్తున్నారని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాధితులకు అండగా నిలుస్తూ న్యాయ సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. లోక్ అదాలత్ లాంటి వేదికల్లో పౌర శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి పరిధిలోని రాజీకాగలిగిన కేసులు, మోటారు ప్రమాదాల కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్కారానికి వస్తాయన్నారు. ప్రభుత్వ సంస్థలు, బీమా కంపెనీలు, బ్యాంకులు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు, కక్షిదారులు ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు. కార్యక్రమంలో భాగంగా గనవ్యర్థాల నిర్వహణ, పునర్వినియోగం, కాలుష్య నివారణ పద్ధతులపై రూపొందించిన పోస్టర్లు జిల్లా కోర్టు న్యాయమూర్తులు, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. వి. శేషమ్మ, మెట్రోపాలిటిన్ సెషన్స్ జడ్జి ఎం. వెంకటరమణ, ఫ్యామిలీ కోర్టు జడ్జి కె. రాధారత్నం, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. సత్యనారాయణ, ఏపీ బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ ఎస్. కృష్ణ మోహన్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్న

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు స్పీకర్ పదవి ద్వారా అత్యున్నత గౌరవం ఇచ్చి ప్రధాన బాధ్యతలు అప్పగించారని అన్నారు ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పరిమితులకు లోబడి హుందాగా పని చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ,దేవ స్థానం డిప్యూటీ కమిషనర్ కె. సుజాత,ఆలయ సహాయ కమి షనర్ మరియు కార్యనిర్వహణ అధికారి బండారు ప్రసాద్,దేవస్థాన అధికారులు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉంచాలన్నారు. సొసైటీలకు పాలకవర్గాలు లేనందున, ఎరువుల పంపిణీలో దుర్వినియోగం జరగకుండా, సమస్యలు తలెత్తకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖకు సంబంధించిన అంశాలపై శాంతకుమారి సమీక్షించారు. సాంఘిక సంక్షేమశాఖలకు సంబంధించిన అంశాలపై కె.సింహాచలం సమీక్షించారు. ప్రవేశాలు, ఫలితాలు, అవసరాలను బట్టి బిసి సంక్షేమశాఖకు చెందిన 3, సాంఘిక సంక్షేమశాఖకు చెందిన 3 ప్రభుత్వ ప్రీమెట్రిక్ హాస్టళ్లను ఎంపిక చేసి, వాటి అభివృద్ధికి ప్రణాళికలను రూపొందిస్తే నిధులను మంజూరు చేస్తామని జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు, జెడ్‌పి సిఇఓ శ్రీధర్‌రాజా, డిప్యూటీ సిఈఓ రాజ్‌కుమార్, రెండు జిల్లాల జెడ్‌పిటిసి సభ్యులు, కమిటీ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రూ. 212 కోట్ల ఎన్టీఆర్ భరోసా

(మొదటి పేజీ తరువాయి)

మేర నిధులు మంజూరయ్యాయి. ఈ నెల 29న బ్యాంక్ల నుంచి నగదు డ్రా చేసేలా సచివాలయ ఉద్యోగులకు ఆదేశాలు అందాయి. జులై 1నే ఇంటి వద్దనే సచివాలయ ఉద్యోగులతో వంద శాతం పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టారు. లేకుంటే తర్వాత రోజున పూర్తి చేయాల్సి ఉంటుంది. పెన్షన్లు అందుకుంటున్న వృద్ధులు జిల్లాలో 1,71,602 మంది, వితంతువులు 74,652 మంది, ఒంటరి మహిళలు 10085 మంది ఉన్నారు.

మీ కష్టాలను చూసి చలించిపోయాలి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్దారులకు బహిరంగ లేఖ రాశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. 'మీకు అండగా నిలుస్తూ, సంక్షేమం చూసే ప్రజా ప్రభుత్వం ఏర్పాటైంది. మేనిఫెస్టోలో చెప్పినట్లు పింఛన్ ను ఒకేసారి రూ.వెయ్యి పెంచి ఇస్తున్నాం. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలు ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది. జులై 1 నుంచే పెంచిన పింఛన్లు ఇంటి వద్దే అందిస్తాం. ఆర్థిక సమస్యలున్నా.. ప్రజా సంక్షేమం కోసం తొలి రోజు నుంచే నిర్ణయాలు తీసుకుంటున్నాం. పింఛన్ల పెంపు వల్ల ప్రభుత్వంపై నెలకు అదనంగా రూ.819 కోట్ల భారం పడనుంది.

నాటి అధికార పక్షం మిమ్మల్ని పింఛన్ విషయంలో ఎంతో క్షోభ పెట్టింది. ఎన్నికల సమయంలో 3 నెలలు మీ కష్టాలు చూసి చలించిపోయాను. మండుటెండలో, వడగాడ్పుల మధ్య మీరు పడిన అగచాట్లు చూశా. ఏప్రిల్ నెల నుంచే పింఛన్ పెంపును వర్తింపజేస్తానని మాట ఇచ్చా. ఏప్రిల్, మే, జూన్ నెలలకూ పెంపును వర్తింపచేసి మీకు అందిస్తున్నాం" అని లేఖలో సీఎం పేర్కొన్నారు.

జీవీఎంసీలో 78 మంది ఉద్యోగ విరమణ

(మొదటి పేజీ తరువాయి)

సుఖశాంతులతో, కుటుంబంతో ఆనందంగా గడపాలని జీవీఎంసీ అదనపు కమీషనరు డా.వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అదనపు కమీషనర్లు ఎస్.ఎస్.వర్మ, డా.వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజినీరు పి.రవిక్రిష్ణరాజు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్ లతో కలిసి ఉద్యోగుల విరమణ సన్మాన కార్యక్రమంలో జీవీఎంసీ లో సుదీర్ఘకాలం వివిధ స్థాయిలలో విధులు నిర్వహించి శనివారం ఉద్యోగ విరమణ పొందిన 78 మంది ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనరు డా.వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు, ప్రభుత్వానికి ఎన్నో సేవలు అందించారని, ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరని, ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని ఆనందదాయకంగా గడపాలని సూచిస్తూ, అసిస్టెంట్ ఇంజినీరు టి.వి.సత్యనారాయణ ఆఫీసు నిర్వహణ విధులను ఎంతో చాకచక్యంగా పలువురు కమీషనర్ల మన్ననలను పొందారని ప్రశంసించారు. ఇటువంటి కార్యక్రమములు స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన జెమ్స్ అసోషియేషన్ సభ్యులను అభినందించారు. అనంతరం అదనపు కమీషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వారి ఉద్యోగ విరమణ అనంతరం ఖాళీగా ఉండకుండా ఏదో ఒక వ్యాపకం చేస్తూ, ఉద్యోగ విరమణ పొందామనే భావన మదిలో రానీయరాదని, జీవీఎంసీ పర్యవేక్షకులు ఎన్.ఎస్.భవానీదేవి, టి.పి.ఆర్.ఓ లు భాస్కరరావు, బి.శ్రీనివాసరావు, మినిస్టిరియల్ ఉద్యోగులుతో పాటు పలువురు ఇద్దరు టాక్స్ కలెక్టర్లు ఎం.వి.సుబ్బరాల్ రావు, ఎన్.రాంబాబుల సేవలను కొనియాడారు. అనంతరం ప్రధాన ఇంజినీరు పి.రవిక్రిష్ణరాజు మాట్లాడుతూ ఆధ్యాత్మికత సేవా తో, కుటుంబంతో జీవితం ఆనందదాయకంగా గడపాలని తెలిపారు. జీవీఎంసీలో నేడు ఉద్యోగ విరమణ పొందిన 78 మంది పలు విభాగాలలో ఎన్నో సేవలు అందించారని, వారిలో కార్య నిర్వాహక ఇంజనీరు బి.మోహన్ రావు, ఉపకార్య నిర్వాహక ఇంజనీరు వేణుగోపాలరావు, సహాయక ఇంజనీరు టి.వి.సత్యనారాయణ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం అదనపు కమీషనరు డా.వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల సేవలను కొనియాడారు. నేడు ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఇద్దరు డ్రైవర్లు, 7 గురు ఫిట్టర్ హెల్పర్లు, 1 చైన్ మెన్, 16 మంది మజ్దూర్లు,

ఇద్దరు బోర్ వెల్ అటెండర్లు, 5 గురు టర్నకాక్ లు, 1 పిహెచ్ మేస్త్రీ, 32 మంది పీహెచ్ వర్కర్లు, 4 గురు మినిమం టైం స్కేలు ఉద్యోగులు ఉన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందినవారందరినీ ప్రత్యేకంగా దుశ్శాలువులతో సత్కరించి జ్ఞాపికలను అందించడంతోపాటు వారికి రావలసిన రూ.8.50 కొట్ల ప్రావిడెంట్ ఫండ్ చెక్కులను అధికారులు అ

సాయి కుమార్ ఆలోచనకు

ఫిదా ఐన రెడ్ క్రాస్ చైర్మన్

అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని హితవు

నరసన్నపేట, జూన్ 29, మేజర్‌న్యూస్: పోలాకి మండలం, చిన్నజడూరు గ్రామంలో వైద్యశిబిరం, రక్తద్రక్తదానా శిబిరం ఘనంగా జరిగాయి. చిన్నజడూరు గ్రామానికి చెందిన టి.సాయికుమార్ స్థానిక మెడికవర్ వైద్యశాలలో సీనియర్ టెక్నీషియన్ గా విధులు నిర్వర్తిస్తూ, అన్నయ్య టి.మధు (ఇండియన్ ఆర్మి) జన్మదినం సందర్భంగా తమ్ముడు సాయికుమార్ గ్రామానికి మంచి చెయ్యాలనే సహృదయంతో మెడికవర్ డా.ప్రభు ఆధ్వర్యంలో వైద్యశిబిరంతో పాటు, ఇండియన్ రెడ్ క్రాస్ సహాయంతో రక్తదానశిబిరాన్ని నిర్వహించారు. సాయి కుమార్ ఆలోచనకు ఫిదా అయిన రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు సాయి కుమార్ ను అందరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవకై తమవంతు కృషి చేయాలన్నారు. వైద్య శిబిరంలో సుమారు వందమందికి పైగా గ్రామస్థాయిలో పాల్గొని బిపి, షుగర్ పరీక్షలతోపాటు, ఈసీజి చేయించుకున్నారని తెలిపారు. అనంతరం రక్తదాతలని, మెడికవర్ సిబ్బందితోపాటు కార్యక్రమ నిర్వాహకులు సాయి కుమార్‌ను సత్కరించి, ప్రశంసించారు. అనంతరం సాయి మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే ప్రజలు దూరంగా ఉండే వైద్యశాలకు వచ్చి పరీక్షలు చేయించుకో టానికి స్థోమత లేక ఇబ్బందిపడుతున్నారని, అందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టా మన్నారు. ఉచితంగా మనమందులు అందజేసిన మెడికవర్ యాజమా న్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ యాజమాన్యం, సాయి కుమా ర్ కుటుంబం, మెడికవర్ వైద్యశాల వైద్యులు, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే శ్రేయస్కరం

జిల్లా మేజిస్ట్రేట్ సౌమ్య జోస్విన్

పార్వతీపురం, జూన్ 29, మేజర్‌న్యూస్: రాజీ మార్గమే శ్రేయస్కరమని జిల్లా మేజిస్ట్రేట్ జె. సౌమ్య జోస్విన్ అన్నారు. స్థానిక జిల్లా కోర్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో మేజిస్ట్రేట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారంలో ఒక భాగమని ఇది న్యాయస్థానంలో వ్యాజ్యానికి ముందు పెండింగ్‌లో ఉన్న వివాదాలు,కేసులను సామరస్యంగా పరిష్కరించుకుని రాజీ చేసుకునేలా చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కోర్ట్ లో కేసు నడుస్తున్నంత కాలం కక్షిదారులు వాయిదాలకు రావాలని పేర్కొన్నారు. ఎంతో ఖర్చు, ఆరోగ్యం, సమయం వృధా అవుతున్నాయని భావించి కక్షిదారుల శ్రేయస్సు కోసం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. లోక్ అదాలత్ లో ఒక్కసారి కోర్ట్ సమక్షంలో రాజీ కుదుర్చుకున్నాక మళ్ళీ అదే విషయంపై ఏ కోర్ట్ లోను కేస్ వేసే అవకాశం ఉండదని కక్షిదారులతో అన్నారు. ఇరువురి అంగీకారంతోనే కేసులలో రాజీ చేయడం జరుగుతోందన్నారు. మొత్తం 127 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రొనోట్ కేసులు -7, విద్యాశాఖ పిటీషన్లు-1, భూతగాదా కేసులు - 4, సివిల్ కేసులు-12, ఐపిసి కేసులు 109, ఎన్.ఐ యాక్ట్ కేసులు 3, ఎక్సయిజ్ కేసులు-3 లను ఇరుపక్షాల సమక్షంలో పరిష్కరించామని మేజిస్ట్రేట్ వివరించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు యం. రాఘవేంద్ర, జి. లక్ష్మణ్ రావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.చంద్ర కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సఆఫీసియో సభ్యునిగా

లప్రమాణ స్వీకారం చేస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

పట్టణంలో మౌళిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తా : బేబినాయన



బొబ్బిలి, జూన్ 29, మేజర్‌న్యూస్: మున్సిపల్ పరిధి లోని 31 వార్డు లకు పార్టీ లకు అతీతంగా అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు శనివారం బేబినాయన మున్సిపల్ సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎక్స్ అఫీసియో సభ్యునిగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ పట్టణం లోని 31 వార్డు లో పార్టీలకు అతీతంగా తనవంతు అభివృద్ధి కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న కొద్ది రోజుల లో అధికారులు, కౌన్సిలర్ లతో కలిసి రివ్యూ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయడానికి కృషి చేద్దాం అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బేబినాయన ను మున్సిపల్ చైర్మన్ సాపు వెంకట మురళి కృష్ణ, కమిషనర్ ఎల్. రామలక్ష్మి, అదికార, ప్రతిపక్ష కౌన్సిలర్ లు తదితరులు పుష్ప గుచ్చాలు,సాలువాలతో అభినందించారు.

మద్దిగ్రామంలో రైతులకు వరి విత్తనాలను

పంపిణీ చేసిన ఎంపీపీ కె.రాంబాబు

ఖరీఫ్ సీజనకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

పద్మనాభం, జూన్ 29, మేజర్‌న్యూస్: త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజనకు సంబందించి రసాయనిక ఎరువులను కూడా రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంచాలని ఎంపీపీ కె.రాంబాబు మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం మద్దిగ్రామ రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారులు సిద్ధం చేసిన వరి విత్తనాలను ఆయన రైతులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజనకు అవసరమైన ఎరువులను కూడా ముందస్తుగా రైతు భరోసా కేంద్రాలలో సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎట్టిపరిస్థితులలో నైనా ఎరువులు కొరత రాకూడదని ఆయన అన్నారు. అలాగే వ్యవసాయ అధికారులు సూచించిన యాజమాన్య పద్ధతులను నారుమడులలో రైతుల పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు కె. నగేషకుమార్, మండల టీడీపీ యూత్ అధ్యక్షుడు కె.సత్యనారాయణ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల బారి నుండి యువతను కాపాడాలి

-జిల్లాలో జరుగుతున్న గంజాయి వ్యాపారాన్ని అరికట్టాలి -ఏఐవైఎఫ్ డిమాండ్

శ్రీకాకుళం, జూన్ 29, మేజర్‌న్యూస్: జిల్లాలో జరుగుతున్న మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అడ్డుకట్ట వేయాలని అఖిలభారత యువజన సమాఖ్య డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం పట్టణంలో రామ లక్ష్మణ కూడలి వద్ద మానవహారం చేపట్టి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోన్న శ్రీనివాసరావు లు మాట్లాడుతూ యువత, విద్యార్థులను మత్తు పదార్థాల బారి నుండి రక్షించాలని, జిల్లాలో ఎక్కడ చూసినా గంజాయి వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు వ్యవస్థ ఏం చేస్తుందో ప్రజలకు చెప్పాలని అన్నారు. జిల్లాలో పాఠశాలలు, కళాశాల వద్ద తెలియని వ్యక్తులు చాక్లెట్ల రూపంలో మత్తు పదార్థాలను కలిపి విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారని అన్నారు. మాదకద్రవ్యాల రవాణాను జిల్లాలో పూర్తిగా కట్టడి చేయాలని వారు కోరారు. ప్రభుత్వ అధికారులు, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రచారాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సాంబశివరాజు, కిషోర్ విద్యార్థులు పాల్గొన్నారు.

హోంమంత్రి అనితకు పి.టి.ఎల్.యు అభ్యర్థన

4లక్షల మంది ప్రైవేటు టీచర్లు, లెక్చరర్స్ సమస్యలుపై దృష్టి సారించండి

నరసన్నపేట, జూన్ 29, మేజర్‌న్యూస్: మన రాష్ట్రంలో సుమారు 4 లక్షల మంది ప్రైవేట్ విద్యా సంస్థలలో ప్రైవేటు టీచర్లు, లెక్చరర్స్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందిగా పనిచేస్తున్నామని మా సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో రాష్ట్ర హెూం మినిస్టర్ వంగలపూడి అనిత కు ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన హెూం మినిస్టర్ తో మాట్లాడుతూ.. చట్ట ప్రకారం మా ఉద్యోగాలకు, వేతనాలకు, ఉద్యోగ భద్రతకు, అనేక చట్టాలు, నిబంధనలు, ఉన్నప్పటికీ. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు వాటిని పాటించకుండా, మాకు సరైన వేతనాలు ఇవ్వకుండా నిబంధన విరుద్ధంగా ఎక్కువ గంటలు పని చేయించుకుంటూ మా శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనివల్ల కొన్ని లక్షల మంది ప్రైవేటు టీచర్లు, లెక్చరర్స్ శారీరిక మానసిక ఒత్తిడికి గురవుతూ చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మా సమస్యలు పరిష్కరిస్తామని గత వైసిపి ప్రభుత్వం మనిఫెస్టో పెట్టి మరి హామీ ఇచ్చినప్పటికి ఏమాత్రం పట్టించుకోలేదని వివరించారు.అందువల్ల మొన్న జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలోని సుమారు 4 లక్షల మంది ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ కుటుంబాలు వైసిపి ఓటమికి, మరియు మన పార్టీ గెలుపుకు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. మీరు మా సమస్యలు పరిష్కరిస్తారని అందరూ ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు.మా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు అవ్వదని ఆమెకు వివరించారు. కాబట్టి మన ప్రభుత్వం మా సమస్యల పరిష్కారని చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా హెూమ్ మినిస్టర్ అనిత స్పందిస్తూ ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ కోసం రెండు బెంచ్‌లు ఏర్పాటు

-169 కేసులు పరిష్కారం : సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ

బొబ్బిలి, జూన్ 29, మేజర్‌న్యూస్: బొబ్బిలి కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ కోసం రెండు బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జాతీయ లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ తెలిపారు. ఈ మేరకు శనివారం మండల సేవా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా 169 కేసులు సత్వరమే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అరుణ శ్రీ గారు మాట్లాడుతూ నగదు కు సంబంధించిన సివిల్ కేసులు 26, టైటిల్ సివిల్ కేసులు 3, ఇంటి 14, చెక్ బౌన్స్ కేసులు 9, పోలీసు (సిసి) కేసులు 11, ఎక్సైజ్ కేసులు 13, తదితర కేసులు సత్వరమే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. తనతో పాటు జూనియర్ సివిల్ జడ్జి ఎం రోహిణి రావు, న్యాయవాదులు షణ్ముఖ రావు, ఎన్ ప్రేమలత, న్యాయవాదులు సంఘ అధ్యక్షుడు పి.ఎం మురళి కృష్ణ, జి జి కె శర్మ, సంబంధించిన పోలీసులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బంది సమన్వయంతో

కృషిచేసి మెరుగైన పౌర సేవలు అందించాలి

స్థానిక శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు

విజయనగరం టౌన్, జూన్ 29, మేజర్‌న్యూస్: ప్రజా హితాన్ని కాంక్షించి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషిచేసి మెరుగైన పౌర సేవలు అందించాలని స్థానిక శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు చెప్పారు. ఈరోజు సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయానికి ఆమె చేరుకున్నారు. ఆమెకు నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చులయా యాదవ్, కమిషనర్ ఎం.ఎం.నాయుడు, సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, వివిధ విభాగాల అధికారులు స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందించారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పట్నాన వెంకటేశ్వరరావు, అప్పలరాజు తదితరులు మొక్కలను ఇచ్చి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జూలై ఒకటో తేదీ నుండి నిర్వహించనున్న స్టాఫ్ డయేరియా కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సిబ్బంది అధికారులు మంచి సేవలు అందించాలని కోరారు. ముఖ్యంగా నగరం లో పారిశుధ్యం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను పరిగణలోకి తీసుకొని శతశాతం అమలయ్యే విధంగా చూడాలన్నారు. తాగునీటి అవసరాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఈ ఈ కే.శ్రీనివాసరావు, ఏసీపీలు మధుసూదన రావు, అమ్మాజీ రావు, మేనేజర్ ప్రసాదరావు, టిపిఆర్ఓ సింహాచలం,డీఈలు, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

విజయనగరం 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు

విజయనగరం క్రైమ్, జూన్ 29, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఆదేశాలతో జూన్ 29న విజయనగరం పట్టణంలోని అపెక్స్ జూనియర్ కళాశాలలో విజయనగరం 1వ పట్టణ సిఐ శ్రీ బి. వెంకటరావు, విముక్తి స్వచ్ఛంద సంస్థ సహకారంతో అపెక్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వినియోగం వలన కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయనగరం 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు మాట్లాడుతూ - యువత మత్తు పదార్థలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ప్రజలెవ్వరూ మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని, మద్యపానానికి, ధూమపానానికి దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడినవారు అనేక దుష్పరిణామాలకు గురవుతారన్నారు. చెడు సహవాసాలతో, వ్యసనాలకు యువత బానిసై లక్ష్యంకు దూరం కావద్దన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడే యువత శారీరక రుగ్మతలకులోనై, జ్ఞాపకశక్తి కోల్పోయి, విచక్షణ, విజ్ఞతకోల్పోయి, నేరాలకు పాల్పడుతూ, దురదృష్టవసాత్తు కేసుల్లో నిందితులుగా మారుతూ, తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. కావున మత్తు పదార్థాల వినియోగంకు యువత దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మత్తు పదార్థాల విక్రయం, రవాణ, వినియోగించే వారి సమాచారాన్ని డయల్ 100 లేదా టాస్క్ఫోర్స్ సిఐ అందించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణ కేసుల్లో ఎవరైనా యువత ఒకసారి చిక్కుకొని, అరెస్టు అయినట్లయితే, ఇక వారి భవిష్యత్తు నాశనమైనట్లేనన్నారు. నిందితులపై నేరం రుజువు అయినట్లయితే 10సం. లకు పైబడి జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. యువత చెడు మార్గంలోకి వెళ్ళకుండా, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దనిహితవు పలికారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయం గురించిన సమాచారాన్ని దయాళ్ 100 లేదా టాస్క్ఫోర్స్ సిఐ 9121109416 అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా? హేమంత్ భార్గవ్, ఎండి, న్యూరో సైక్రియాటిక్, శ్రీ వ.కాళి ప్రసాద్, ఎస్ఇడి, విముక్తి స్వచ్ఛంద సంస్థ ఇన్చార్జ్, ఎన్. చంద్ర ఎస్ఇడి విముక్తి స్వశ్చంద సంస్థ కౌన్సిలర్, విజయనగరం 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు, ఎస్ఐ నవీన్ పడాల్, అపెక్స్ కళాశాల ఉపాద్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎంసిఏ ఆధ్వర్యంలో జయహెూభారత్

భారత్ విజయాన్ని కాంక్షిస్తూ క్రీడాకారుల ర్యాలీ

నరసన్నపేట, జూన్ 29, మేజర్‌న్యూస్: బ్రిస్ బెన్ లో జరుగుతున్న ఇండియా దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న టి 20 ఫైనల్ మ్యాచ్ లో భారత్ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ నరసన్నపేట క్రికెట్ క్రీడాకారులు అభిమానులు వై ఎం సి ఏ సెక్రెటరీ గొద్దు చిట్టిబాబు, క్రికెట్ కోచ్ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. భారత్ విజయతీరాలు చేరుకోవాలని కాంక్షిస్తూ నినాదాలు చేశారు. కళాశాల మైదానంలో క్రికెట్ క్రీడాకారుల అభిమానుల కోసం భారీ తెర ఏర్పాటు చేసి క్రికెట్ ప్రత్యక్ష ప్రసారం వీక్షించేందుకు వై ఎం సి ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

కోమార్తిలో నేను బడికిపోతా అవగాహన ర్యాలీ

నరసన్నపేట, జూన్ 29, మేజర్‌న్యూస్: నర్సంపేట మండలంలో కోమర్తి ఎంపీయుపీ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి పి. దాలినాయుడు ఆధ్వర్యంలో శనివారం నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాలలోనే ఉండాలని తెలియజేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్సు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం పై విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు గ్రామస్తులకు అవగాహన కల్పించడమైనది. అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ టీచర్స్ తో సమావేశం నిర్వహించడం జరిగింది ప్రతి పిల్లవాడు కు పౌష్టికాహారం అందించాలని, ప్రతి పిల్లవాడు అంగన్వాడి సెంటర్ నందు పేరు నమోదు చేసి ఉండాలని, మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

రోడ్డు మరమ్మతు పనులు సత్వరం చేపట్టాలి

అధికారులకు ఎమ్మెల్యే బోనెల ఆదేశం

పార్వతీపురం, జూన్ 29, మేజర్‌న్యూస్: పట్టణంలో బైపాస్ రోడ్డు ఫ్లై ఓవర్ రోడ్డులు కొన్నిచోట్ల అధ్వాన్న స్థితికి చేరుకొని వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అలాగే ప్రమాదాలకు దారితీసి కొంతమంది గాయాలు పాలు కావడంతో పాటు ఆస్తి నష్టాన్ని సరిచూస్తున్నారని వర్షాకాలం నేపథ్యంలో గుంతలు మరింత విస్తరించి భారీ వాహనాలు రాకపోకలు చేసే క్రమంలో ప్రమాదాలు చోటు చేసుకుంటారని రోడ్లు భవనాల శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలన చేసి సత్వర మరమ్మతు పనులు చేపట్టాలని పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశించారు. శనివారం ఉదయం పట్టణంలోని ఫ్లైఓవర్ బైపాస్ రోడ్డు నందు స్థితిగతులను పార్టీ నాయకులు శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల మరి ఇబ్బందుకర పరిస్థితుల్లో రోడ్డులు ఉండటాన్ని చూసి చలించిపోయి అక్కడికక్కడే కార్యకర్తలను రోడ్డు మరమ్మతుల కోసం కాంక్రీట్ ను సన్నద్ధం చేయాలని సూచిస్తూ తన చేతుల మీదుగా గుంతలను కప్పి అధికారులకు అప్రమత్తం చేయడం కనిపించింది. అక్కడి నుండే అధికారులకు ఫోన్లో విషయం తెలియజేసి పట్టణం నలుమూలలో ఉన్న ప్రమాదకర గుంతలను సత్వరమే పక్కాగా మరమ్మత్తు పనులు చేపట్టి వాహన చోదకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రమాదానాలు చోటు చేసుకోకుండా అప్రమత్తం కావాలని ఆదేశించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సీతారాం నారాయణరావు కోలా మధు ఫోను చంద్రమౌళి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు టి పి ఎస్ మున్సిపల్ సిబ్బంది కార్యకర్తలు ఉన్నారు.

ఎమ్మెల్యే 'బండారు 'చేతుల మీదుగా

జనసేన పార్టీ అంబులెన్సులు పునః ప్రారంభం

కే .కోటపాడు, జూన్ 29, మేజర్‌న్యూస్: మాడుగుల నియోజకవర్గంలో ఉచితంగా అంబులెన్సు తన సొంత నిధులతో ఏర్పాటు చేసి బాధితులను ఆదుకోవడం మంచి పరిణామం అని దీనికి ముందుకు వచ్చిన మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాయపు రెడ్డి కృష్ణను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. శనివారం ఆయన ఇక్కడికి వచ్చిన సందర్భంగా స్థానిక మరిడి మాంబ ఆలయం వద్ద తన సొంత నిధులతో రాయపురెడ్డి కృష్ణ ఏర్పాటు చేసిన రెండు అంబులెన్సును ఎమ్మెల్యే బండారు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ నియోజక వర్గంలోని నాలుగు మండలాలకు ఈ ఉచిత అంబులెన్సులు ఉపయోగపడేలా అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే వీటిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జనసేన పార్టీ ఇంచార్జ్ రాయపరెడ్డి కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వల్ల అప్పట్లో వీటిని ప్రారంభించలేకపోయామని ఇప్పుడు అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసామన్నారు. అవసరమైన వారు 9848006688, 9848006699 నెంబర్లకు ఫోన్ చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఉగ్గిన త్రినాథ్, కుంచ అంజిబాబు, చుక్క నారాయణమూర్తి, బాలిబోయిన సంతోష్, టిడిపి మాజీ ఇంచార్జ్ పి వి జి కుమార్, టిడిపి నాయకులు దోకల నరసింహమూర్తి, దాడి ఎరుకు నాయుడు, పూడి శ్రీనివాసరావు, జెసిబి నాయుడు, చిరికి రమణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో పిడుగు

భయాందోళనలో సిబ్బంది



రావికమతం, జూన్ 29, మేజర్‌న్యూస్: మండలంలో కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఆవరణలో ఉన్న సీజ్ చేసిన కంటైనర్ పై సాయంత్రం పిడుగు పడింది. దీంతో భారీ పేళ్లుల్లు సంభవించాయి. ఈ శబ్దాలకు స్టేషన్లో సిబ్బంది భయంతో బిక్కు బిక్కు మని గడిపారు. భారీ శబ్దాలకు గ్రామానికి చెందిన పలువురు స్టేషన్ కు తరలివచ్చి వింతగా చూశారు ఏ ఒక్కరు సంఘటన స్థలానికి వెళ్లేందుకు సాహసించలేదు. 2019లో ఈ కంటైనర్ ను సీజ్ చేసామని కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు తెలిపారు. పిడుగుపాటుకు కంటైనర్ పూర్తిగా కాలిపోగా ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోలేదని తెలిపారు, స్టేషన్ భవనానికి ఏటువంటి నష్టం జరగలేదని తెలిపారు.

అరట్లకోటలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ

పాయకరావుపేట, జూన్ 29, మేజర్‌న్యూస్: పాయకరావుపేట మండలం అరట్లకోట గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద శనివారం రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పలనర్స,ఉప సర్పంచ్ తూము రమణ, గ్రామ శాఖ టీడీపీ అధ్యక్షులు కట్టా శ్రీను,జనసేన అధ్యక్షులు తుమ్మల గణేష్,అసిస్టెంట్ వ్యవసాయ అధికారిణి రమ్య,తుమ్మల బాబ్జీ,తూము దొరబాబు, చిట్టిపాళ్ల బాబ్జీ, దొమ్మేటి చరణ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆడ.. ఈడ. ఆమె

-సర్పంచ్ ద్విపాత్రాభినయం
-టీడీపి, వైసిపి ఫ్లెక్సీల్లోనూ సర్పంచ్
-ముందే చెప్పిన ' సూర్య ' దినపత్రిక

అనకాపల్లి, జూన్ 29, మేజర్‌న్యూస్: పురుషులతో మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారు. రాజకీయాలలో సైతం పురుషులతో సమానంగా రంగులు మార్చేస్తున్నారు. గ్రామీణ మహిళలకు రాజకీయం తెలియదు అనుకుంటే పప్పులో కాలేసినట్టే. ఏ పార్టీ అధికారంలోకి వచ్చింది అన్నది ముఖ్యం కాదు. మన హవా కొనసాగుతోంది? లేదా ? అన్నదే ముఖ్యం. ఆ గ్రామంలో గత ప్రభుత్వ హాయంలో వైసిపి నుంచి సర్పంచ్ గా గెలిచిన ఆమె నేడు టీడీపీ కి చెందిన ఫ్లెక్సీలలో దర్శనమిచ్చి ఔరా అనిపించారు. ఈ నెల 7 వ తేదిన నేటి దినపత్రిక సూర్య చెప్పినట్టుగా 'ఫిరాయింపులకు సర్పంచులు సిద్ధం 'అను శీర్షిక రుజువైంది. అనకాపల్లి మండలంలోని సర్పంచులు అధికార కూటమి ప్రభుత్వంలోకి వలసల పర్వం కొనసాగుతోంది. గడచిన సర్పంచ్ ఎన్నికల్లో కేవలం ఆరు స్థానాల్లో తెలుగు దేశం పార్టీ సర్పంచులు గెలిచారు. మిగిలిన వారంతా వైసిపి ప్రభుత్వంలో గెలిచిన సర్పంచులే. కాగా నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత వైఎస్ఆర్సీపీ సర్పంచులు అందరూ టీడీపి, జనసేన అంటూ వలసలు పోయేందుకు తట్టా, బుట్టా సర్దేసుకున్నారు. అనకాపల్లి మండలంలోని సుందర య్యపేట పంచాయతీలో గురువారం మరిడి మాంబ అమ్మవారి పండుగను నిర్వ హించారు. గడచిన ఏడు ఏళ్ల తరువాత అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కాగా ఆ గ్రామ సర్పంచ్ బాధపు ధన లక్ష్మి వైసిపి సర్పంచ్ గా గెలిచి నేడు వైసిపి, టీడీపి ఫ్లెక్సీలలో ఫోటోలు వేసుకోవడంతో అంతా ఖంగుతిన్నారు. ఇందులో వింత ఏముంది అనుకుంటే పొరపాటే. సర్పంచ్ ఊరి అందరికీ సర్పంచ్ అని అంటారేమో మరి ఎంపీటీసీ కూడా ఒకరే కదా! అతను కూడా వైసిపినే కదా! మరి ఎందుకు వేయ లేదో? టీడీపి, వైసిపి బ్యానర్లలో క్యాడర్ కూడా సేమ్ టు సేమ్. గ్రామాల్లో టీడీపి కు స్పష్టమైన క్యాడర్ ఉంది. గత ఎన్నికల్లో వైసిపి కు అధిక మెజారిటీ రావడంతో అత్యధికంగా కూడా క్యాడర్ పెరిగిపోయారు. మరి ఆ గ్రామంలో ఎందుకు అలా అన్నది నాయకులకే ఎరుక!

లోక్ అదాలత్‌లో 204 కేసులు పరిష్కారం

భీమునిపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: పి డి ఎమ్ కోర్టులో సివిల్ అండ్ క్రిమినల్ కేసులు135 పరిష్కరించారు. జడ్జి నాగేశ్వర్ రావు లోక్ అదాలత్ మెంబర్ పార్వతీశం. 1వ ఎ డి ఎమ్ అండ్ 2వ ఎ డి ఎమ్ కోర్టు లలో మొత్తం సివిల్ అండ్ క్రిమినల్ కేసులు 69 పరిష్కరించారు. మహిళా జడ్జి సౌజన్య, మరియు ఎపిపి రవి లోక్ అదాలత్ మెంబర్ లు దత్తి ఈశ్వర రావు, న్యాయవాది వాయునంద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్వతీశం, ప్రధాన కార్యదర్శి, కె ఎన్ ఎం సుధాకర్ హాజరైనారు.

చోడవరంలో 300 కిలోల గంజాయి పట్టివేత
ఇద్దరు అరెస్ట్ కారు స్వాధీనం

చోడవరం, జూన్ 29, మేజర్‌న్యూస్: చోడవరం పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల పెట్రోల్ బంకు వద్ద 300 కిలోల గంజాయిని చోడవరం పోలీసులు పట్టుకున్నట్లు సీఐ బి శ్రీనివాసరావు తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు ఎస్ ఐ డి.శేఖరం శనివారం ఉదయం 8 గంటల సమయంలో ఏపీ 31 సి ఇ 65 67 నెంబర్ గల మహేంద్ర కారు ఆపి తనిఖీ చేయగా 150 ప్యాకెట్లలో గంజాయి పట్టుబడినట్లు తెలిపారు. ఒరిస్సా రాష్ట్రం కోరపుట్టి జిల్లాకు చెందిన అనంతపాంగి, కిముడు నిరంజన్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, కారును స్వాధీనం చేసుకొని, నిందితులను కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

బెవర శ్రీనివాసరావు, రమణమ్మ పదవీ విరమణ వేడుకలు

భీమునిపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 2వ వార్డు బొగ్గు రోడ్డు సచివాలయంలో భీమిలి జీవీఎంసీలో ఎ. ఎమ్. హెచ్. ఒ. పదవీ విరమణ చేసిన బెవర శ్రీనివాసరావును, పారిశుద్ధ్య వర్కర్ గా పనిచేసి పదవి విరమణ చేసిన పట్నాల రమణమ్మ లను జోనల్ కమీషనర్ శ్రీమతి కనకమహాలక్ష్మి, ఏసీపీ శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాసరావు 1993 లో సర్వీస్ లో జాయిన్ అయ్యారు. వివిధ ప్రాంతాల్లో పనిచేసి 2017లో భీమిలి టి. పి. ఆర్. ఒ. గా 7 సంవత్సరాలు పని చేశారు. గత 10 నెలల గా భీమిలిలో ఇంచార్జ్ ఎ. ఎమ్. ఒ. హెచ్. గా సేవలు అందించారు. పదవీ విరమణ అనేది ఉద్యోగం కే గాని, మనిషి కాదని అన్నారు. వీరి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎ. ఈ. సుమన్, సూపరిండెంట్, టి. పి. ఆర్. ఓ, శానిటరీ ఇన్స్పెక్టర్స్ బి. మహాలక్ష్మి నాయుడు, శర్మ, సూరిబాబు, రేగాన రవి, పైడి రాజు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, మార్వెల్ రాక్ అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

అనకాపల్లి నూకాంబికను దర్శించుకున్న స్పీకర్ చింతకాయల

అనకాపల్లి, జూన్ 29, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు, అనకాపల్లిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నూకాంబిక అమ్మవారిని శనివారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మర్యాదల తో ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీమంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత, యువ నాయకులు దాడి జైవీర్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బత్తలు తాతబాబు, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు, ప్రగాఢ నాగేశ్వరరావు, మల్ల సురేంద్ర, ఆలయ సహాయ కమిషనర్ బండారి ప్రసాద్, దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ సుధారాణి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామారెడ్డి మరిన్ని పథకాలు సాధించాలి
ఎమ్మెల్యే కే ఎస్ఎన్ఎస్ఎన్ రాజు

చోడవరం, జూన్ 29, మేజర్‌న్యూస్: ఇటీవల హైదరాబాదులో జరిగిన స్టేట్ రైఫిల్ షూటింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలచి గోల్డ్ మెడల్ సాధించిన నల్లమిల్లి రామారెడ్డిని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు శనివారం ఘనంగా సత్కరించారు. స్థానిక ప్రేమ సమాజంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన రామారెడ్డి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి చోడవరం కు మంచి పేరు తీసుకురావాలన్నారు. రామరెడ్డి తల్లిదండ్రులు గవిరెడ్డి, శ్రీలక్ష్మి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, ప్రేమ సమాజం రాజు, ధర్మ తేజ, పనసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివక్ష లేకుండా ఫించన్ల పంపిణి చేయాలి
ఎంపిడిఓ మోహన్ కుమార్

అనకాపల్లి, జూన్ 29, మేజర్ న్యూస్: మండలంలోని సచివాలయ సిబ్బంది ఎటువంటి వివక్ష లేకుండా లబ్దిదారులకు ఇంటికి వెళ్లి సోమవారం ఫించన్ పంపిణీ చేయాలని ఎంపిడిఓ మోహన్ కుమార్ అన్నారు. తుమ్మపాల మేజర్ పంచాయతీ కార్యాలయంలో శనివారం పింఛన్ల పంపిణీ పై సమీక్ష నిర్వహించారు. ముందుగా పంచాయతీ పరిధిలోని పింఛన్ల వివరాలను సచివాలయం సిబ్బందికి వివరించి సోమవారం సాయంత్రం నాటికి 90 శాతం పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఫించన్లు 3 వేల నుంచి 4 వేలకు పెంచి గడచిన మూడు నెలల పెంచిన మొత్తాన్ని జూలై నెలలో కలిపి మొత్తంగా 7 వేల రూపాయలు ఇవ్వనున్నారని, అలాగే వికలాంగులకు 3 వేల నుంచి 6 వేలకు పెంచి సోమవారం పంపింణి చేయనున్నారని, ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అందరూ ఉదయం పంచాయతీ వద్దకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ధర్మారావు, పంచాయతీ ఈఓ ఈశ్వరరావు, సచివాలయం సిబ్బంది

తదితరులు పాల్గొన్నారు.

మొత్తం 12,990 పింఛన్లకు రూ. 8,64,86,500

అనకాపల్లి మండలంలోని 26 పంచాయతీలకు సంభందించి అన్ని రకాల పింఛన్లు 12 వేల 990 ఉన్నాయని పెంచిన సొమ్ముతో కలిపి సుమారు 8 కోట్ల 64 లక్షల 86 వేల 500 రూపాయలు పంపిణి చేయనున్నారని అన్నారు.

మొదటి రోజే 90 శాతం పింఛన్ల పంపిణీ జరగాలి
-పాత పాస్ పుస్తకాల స్థానే రసీదులు
-ఉదయం 6 గంటలకే పంపిణీ ప్రారంభించాలి
-జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విజయనగరం బ్యూరో, జూన్ 29, మేజర్‌న్యూస్: అత్యంత ప్రతిష్టాత్మకంగా పెంచిన పింఛన్లను ప్రభుత్వం జులై నుండి పంపిణీ చేస్తున్నందున పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ బి ఎం.పి.డి.ఓ లను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. 1వ తేదీన ఉదయం 6 గంటలకే పంపిణీ కార్యక్రమం ప్రారంభించాలని సూచించారు. మొదటి రోజునే 90 శాతం పైగా పంపిణీ జరగాలన్నారు. శనివారం కలెక్టర్ వెబెక్స్ ద్వారా పింఛన్ పంపిణీ ఏర్పాట్ల పై ఎం.పి.డి.ఓ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 నుండి 60 మంది లబ్ధిదారులకు ఒక అధికారిని కేటాయించడం జరిగిందని, బయో మెట్రిక్ విధానం లో 7 వేల రూపాయల నగదును లబ్ధిదారుకు అందించి వారి వద్ద నుండి రసీదును పొందాలని సూచించారు. పాత పింఛన్ పుస్తకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని, అలా వినియోగించినచో సంబంధిత ఎం.పి.డి.ఓ పై చర్యలు

తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పింఛన్ తో పాటు సి.ఎం లేఖను కూడా లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కు, పంచాయతీ సెక్రటరీ లకు పింఛన్ పంపిణీ పై ఎం.పి.డి.ఓ లు ప్రభుత్వ నిబంధనలను వివరించి అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమం కావున ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.

అదాలత్‌లో కేసులు పరిష్కారం అన్ని విధాల మేలు
జిల్లా జడ్జ్ బస్ సాయి కళ్యాణ చక్రవర్తి

విజయనగరం లీగల్, జూన్ 29, మేజర్‌న్యూస్: కక్షి దారులకు సత్వర న్యాయం కోసం అదాలత్ లను జిల్లా వ్యాప్తంగా జాతీయ న్యాయ సేవా సంస్థ ఆదేశాలమేరకు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కక్షీ దారుల ను ఉద్దేశిస్తూ జిల్లా జడ్జీ బి సాయి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ రాజీయే రాజమార్గం రాజీయే రాజమార్గమని కేసులను సామరస్య పూర్వకంగా, స్నేహ పూరిత వాతావరణంలో ఎటువంటి వివాదాలు లేకుండా పరిష్కరించే ఏకైక మార్గం లోక్ అదాలత్ లు దోహద పడతాయని అన్నారు. దీని వలన కక్షిదారులకు సమయము డబ్బు వృధా కాకుండా వారిజీవితాలలో మనః శాంతి తో జీవనం సాగించగలరాన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పలు సివిల్, క్రిమినల్ కేసులు, రాజీ పడదగిన కేసులను రాజీ మార్గంలో ఇరు పార్టీల సమ్మతితో శాశ్వతంగా పరిస్కారం చేయబడునని తెలియ జేసిరి ఈ జాతీయ లోక్ అదాలత్ ఉమ్మడి జిల్లాలైన విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలలోని కోర్టు లైన విజయనగరం పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, శృంగవరపుకోట, చీపురుపల్లి, గజపతినగరం, కొత్తవలస, కురుపాం కోర్టు లలో మొత్తంగా 1836 కేసులు పరిష్కరించడం జరిగినది . ఇందులో విజయనగరం 1,136 పార్వతీపుం 138 బొబ్బిలి 160సాలూరు 151 శృంగవరపుకోట 65 గజపతినగరం 91చీపురుపల్లి 50కొత్తవలస 53కురుపాం 19 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కేసులలో సుమారుగా రూ.15,00,00,000 /- మొత్తమును కక్షిదారులకు చెల్లించదానికి బీమా సంస్థ అధికార్లు ఒప్పందం కుదుర్చుకుని రాజీ అయ్యారు. 6,500 మంది కక్షిదారులు ప్రయోజనం పొందిరి ఈ కార్యక్రమం అదాలత్ ప్రిసైడింగ్ అధికార్లు గా న్యాయ మూర్తులు జి. రజని .ఎస్. దామోదర్ రావు . ఎమ్. మీనాదేవి ఎన్. పద్మావతి , కె. నాగమణి , కె. విజయ కళ్యాణి , బి. హెచ్. వి. లక్ష్మి కుమారి, టి. వి. రాజేష్ కుమార్ , ఎల్. దేవి రత్నకుమారి , ,బి. రమ్య , పి. బుజ్జి, ఎమ్. శ్రీనివాస రావు లు వ్యవహరించారు. ఈ అదాలత్ లకు న్యాయ వాదులు అధిక సంఖ్యలో కక్షీ దారులు,పోలీసు,బీమా,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు న్యాయ శాఖా సిబ్బంది పాల్గొన్నారు పీ. ఏ. ఎన్. రాజు, శ్రీ పంపాన రవి కుమార్, శ్రీ పి. కుమార స్వామి ఆధ్వర్యంలో అదాలత్ కు హాజరైన కక్షి దారులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు.

సురభి సంస్కృతిని బ్రతికిద్దాం-పౌరాణిక రంగాన్ని నిలబడదాం
- బాదంగీర్ సాయి విశేష కృషిని అభినందిద్దాం -ఉత్తరాంధ్రలో నాటక సంస్కృతి పురోగతికి చేయూతవుదాం
-విశాఖ కళా సంస్కృతిక భోజుడు విజయ నిర్మాణ సంస్థ అధినేత విజయ్ కుమార్



విశాఖపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: సురభి సంస్కృతిని బ్రతికిద్దాం పౌరాణిక రంగాన్ని నిలబడదాం అని విశాఖ కళా సంస్కృతిక భోజుడు విజయ నిర్మాణ సంస్థ అధినేత విజయ్ కుమార్ పేర్కొన్నారు. నాటక రంగ మనుగడకు బాదంగీర్ సాయి చేస్తున్న విశేష కృషిని అభినందిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. శనివారం శ్రీ భానోదయ నాట్య మండలి (సురభి) హైదరాబాద్ సభ్యులు సురభి 140వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖ పట్నం కళాభారతి ప్రాంగణంలో మాయా బజార్ నాటకం ప్రదర్శించింది. రంగశాయి నాటక సంఘం బాధంగీర్ సాయి కళా భారతి సహకారంతో రంగశాయి మీడియా ద్వారా ఏర్పాటు చేసిన తొలి రోజు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సూరపనేని విజయ కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో నాటక సంస్కృతి పురోగతికి అందరం చేయూతవుదాం అని పిలుపు నిచ్చారు. నాగనబోయిన నాగేశ్వర రావు (ఎన్ ఎన్ ఆర్) మాస్టర్ ఆఫ్ శర్మని గా వ్యవహరించిన వేదికపై అతిథులుగా నాటక రచయిత కొరటాల ప్రభాకర్, పిల్లా రమణమూర్తి, మేడ మస్తాన్ రెడ్డి, వర్రె నాంచారయ్య, రంగస్థలం నటిమని శివ జ్యోతి, రవి బ్రహ్మ, భాను దయ నాట్యమండలి నాగబాబు తదితరులు అతిథులుగా హాజరయ్యారు. కళాభారతి ఆడిటోరియం హౌస్ ఫుల్ అవ్వడంతో ప్రేక్షకులు కూర్చునే అవకాశం లేక వెనుతిరిగి కొందరు వెళ్లిపోవాల్సి వచ్చింది.

మైమరపించిన మాయాబజార్ నాటకం:

ఎ శశిరేఖా పరిణయం నేపథ్యంగా సాగే ఈ కథ మాయాబజార్. దీని ప్రభావంతో సుభద్ర అభిమన్యుని తీసుకొని, పుట్టినిల్లు వదిలి వెళ్ళిపోతుంది. అడవి ప్రయాణములో వారిని భీమసేనుని పుత్రుడు ఘటోత్కచుడు తారసపడడం, వారికి జరిగిన అవమానం తెలుసుకొని, కౌరవులకు గర్వభంగము చేసి, శశిరేఖా అభిమన్యులకు వివాహము చేస్తానని ప్రతిన పూని, ద్వారకకు చేరి, కృష్ణుని దర్శించి, అతని సలహామేరకు శశిరేఖను తన ఇంటికి చేర్చి, తాను మాయా శశిరేఖ రూపముదాల్చి, తన అనుచరులతో కౌరవులను, వారి బంధువర్గంని అల్లరి పెట్టి, పరాభవించి, తుదకు శశిరేఖాభిమన్యుల వివాహము జరిపించుటతో కథ ముగిసింది. ఘటోత్కచుని గుహ, అభిమన్యుడు, ఘటోత్కచుడు మాయాయుద్ధంలో ఆగ్నేయాస్త్రం, వారుణాస్త్ర ప్రభావములతో మంటలు, నీరు స్టేజ్ పై చూపడం, మాయా యుద్ధ ఘట్టాలు మాయాబజార్ వింతలు, ఒకే వేదిక పై శశిరేఖ - అభిమన్యులు వేర్వేరు దృశ్యాలలో విరహ గీతాలాపన, ఇంకా అనేకమైన అద్భుతమైన ఎఫెక్ట్స్, భారీ సెట్టింగులతో ఆద్యంతం మాయాబజార్ నాటకం ప్రేక్షకులను మైమరపించింది.

భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
ఎమ్మెస్సీ పీజీ కోర్స్ ఆర్గానిక్ కెమిస్ట్రీ

భీమునిపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొట్టమొదటిసారిగా ఎమ్మెస్సీ పీజీ కోర్స్ ఆర్గానిక్ కెమిస్ట్రీ 2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రారంభించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పాసై ఏపీ పీజీ సెట్ లో క్వాలిఫై అయిన విద్యార్థిని విద్యార్థులు ఈ కళాశాలలో పీజీలో చేరవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సదా అవకాశాన్ని భీమిలి చుట్టుప్రక్కల గ్రామాల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇప్పటి వరకు బ్యాచిలర్ డిగ్రీ స్థాయి వరకే ఉందని ప్రస్తుతం పీజీ కోర్సు పెంచడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలకు పిజి కోర్స్ మంజూరు చేసిన కళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ కు, కళాశాల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పాల సంఘం అధ్యక్షునిగా ఈర్లె శ్రీనివాస్ ఏకగ్రీవం

చోడవరం, జూన్ 29, మేజర్‌న్యూస్: చోడవరం పట్టణంలోని ఎడ్ల వీధి, ఊక పేట పాల సంఘం అధ్యక్షునిగా ఈర్లే శ్రీనివాస్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. శనివారం జరిగిన పాల సంఘం సభ్యుల సమావేశంలో శ్రీనివాస్ కు సభ్యులందరూ ఆమోదం తెలపడంతో అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా పాడి రైతులకు, శ్రేయోభిలాషులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. రెండవసారి పాల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవమైన శ్రీనివాసును పలువురు అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.

గంటా శారద హెల్పింగ్ హేండ్స్
ఆర్థిక సహాయంతో వీల్ చైర్ ఏర్పాటు

భీమునిపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: జీవీఎంసీ పరిధి చిల్లపేట గ్రామంలో నడవలేని స్థితిలో ఉన్న రిక్క లక్ష్మి కి వీల్ చైర్ అవసరమని కుటుంబ సభ్యులు నీలాపు శంకర్ రెడ్డికి తెలియపరచడం తో అయన నిత్య సేవకుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి కి చెప్పి అయన గంటా శారద హెల్పింగ్ హేండ్స్ గంటా శారద ని అడిగిన వెంటనే వీల్ చైర్ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ వీల్ చైర్ జీరు వెంకటలక్ష్మి, నీలాపు శంకర్ రెడ్డి, జీరు ఈశ్వరరావు, చిల్ల ఎర్రయ్య రెడ్డి, సరగడ గోపి, చిల్ల. మని రెడ్డి, చిల్ల. శివారెడ్డి, జీరు చిన్న సత్యం, చెట్ల కోటేశ్వరరావు, నేదూరి చంద్రారెడ్డి ద్వారా అందించారు.

సమయానికి రాని బి.తాళ్లవలస
గ్రామ సచివాలయ సిబ్బందిపై ఎంపీడీఒకి ఫిర్యాదు

పద్మనాభం, జూన్ 29, మేజర్‌న్యూస్: మండలంలో బాపిరాజు తాళ్లవలస గ్రామ సచివాలయ సిబ్బంది ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి సచివాలయానికి రాలేదని మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ ఎంపీడీఒ కార్యాలయానికి ఫిర్యాదు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఫించన్న పంపిణీ కార్యాచరణ పై చర్చించడానికి తాను గ్రామ సచివాలయానికి ఉదయం పది గంటలకు వెల్లగా కార్యదర్శి మాత్రమే ఉన్నారని మిగిలిన వారిలో పదకొండు గంటలకు ముగ్గురు అధికారులు వచ్చారని రమణ అన్నారు. మిగిలిన వారు రాలేదని ఆయన అన్నారు. సమయానికి అధికారులు గ్రామ సచివాలయానికి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.

డ్రైవర్ ఆలి సేవలు ప్రశంసనీయం

అనకాపల్లి ప్రతినిధి, జూన్ 29, మేజర్‌న్యూస్: శనివారం జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కార్యాలయం లో ఎస్. కె. ఆలి డ్రైవర్ గా పదవీ విరమణ చేయు సందర్భంగా సన్మాన కార్యక్రమం కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ అధికారి కె.ఇంద్రావతి మాట్లాడు తూ 1982లో ఇరిగేషన్ శాఖ లో మెకానికల్ హెల్పర్ గా విధులలో జాయిన్ అయ్యి 1998లో సమాచార శాఖలో క్లీనర్ గా విధులలో చేరి, 2004 లో డ్రైవర్ గా పదోన్నతి పొంది నేటికి 42 సంవత్సరాలు సర్వీసును విజయవంతంగా నిర్వ హించి నేడు డ్రైవర్ గా పదవీ విరమణ చేస్తున్న ఆలీ ని అభినందించారు. కొవిడ్ సమయం లో ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లో కార్యాలయ ఏ.ఇ. ఎ.రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

తానంలో వరి విత్తనాలు పంపిణీ



పరవాడ, జూన్ 29, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వరి విత్తనాలను రైతులు తీసుకోవాలని తానం సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ అన్నారు. శనివారం తాణాం గ్రామంలో సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రభుత్వ రాయితీతో వరి విత్తనాలు రైతులకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పైల జగన్నాథరావు , వైస్ ప్రెసిడెంట్ వర్రి మంగలక్ష్మి వసంత రావు, వార్డు మెంబెర్స్ 6 వ వార్డు మెంబర్ రొంగల దేవి అప్పారావు,8వ వార్డు మెంబర్ పైల జానకిరావు ,10వ వార్డు మెంబర్ పైల కూమారి ,12వ వార్డు మెంబర్ వర్రి వెంకటరమణ ,1వ వార్డు మెంబర్ లలిత దేముడు బాబు,మరియు పంచాయితీ కార్యాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సంధ్యారాణికి
శుభాకాంక్షలు తెలిపిన సత్తిబాబు
-పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సత్తిబాబు
-పలు సమస్యలు పరిష్కరించాలని మంత్రివర్యులను కోరిన సత్తిబాబు

గరుగుబిల్లి, జూన్ 29, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం మరియు, గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యా రాణికి నాగూరు ఎంపిటిసి సభ్యులు, అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈమేరకు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు గుమ్మడి సంధ్యా రాణికి పుష్ప గుచ్చంను అంద జేసిన అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండ లానికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రివర్యులు సంధ్యారాణిని ద్వారపురెడ్డి సత్య నారాయణ (సత్తిబాబు) కోరారు.

స్కూల్లో విద్యార్థులకు కిట్లు పంపిణీ

పలాస/మందస, జూన్ 29, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవ ర్గంలో నియోజకవర్గ శాసన సభ్యురాలు గౌతు శిరీష ఆదేశాలు మేరకు ఈరోజు మామిడిపల్లి, బొడ్డపాడు ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు కిట్లులు పంపిణీ చేశారు.

వర్షానికి ఇల్లు కోల్పోయిన బాధితులను
పరామర్శించిన టిడిపి నాయకులు

పాయకరావుపేట, జూన్ 29, మేజర్‌న్యూస్: ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు పాయకరావుపేట కృష్ణ వీధికి చెందిన అల్లు అమ్మాజీ, ఇల్లు కూలిపో యింది. విషయం తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను బాధితులను పరామర్శించి సమస్యను హోమ్ మినిస్టర్ అనిత దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర, చించలపు పద్దు, దంతులూరి నాగు,వేములపూడి అప్పారావు,దువ్వు శ్రీనివాస్, ముంజలూరి దుర్గ ప్రసాద్, బోడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పగడ్బందీగా నూతన ఫించన్లను
ఇళ్లలవద్దే పంపిణీ చేయాలి

పద్మనాభం, జూన్ 29, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూలై ఒకటవ తేదీన లబ్దిదారులకు ననూతన ఫించన్లను ఇళ్ల వద్ద అందజేయడానికి అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎంపిడీఓ శైలజ అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ సచివాలయ, కార్యదర్శులతో ఫించన్ల పంపిణీ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సోమవారం ఉదయం ఐదు గంటలకే గ్రామాలలో పర్యటించి లబ్దిదారులకు ఫించన్లను అందజేయాలని ఆమె అన్నారు. ఈ పంపిణీ విషయమై సర్పంచలకు, ఎంపీటీసీలకు,ఇతర నాయకలకు సమాచారం అందజేయాలని ఆమె కోరారు. మండలంలో అన్ని రకాల ఫించన్ల దారులు8078 మంది ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రివర్యులుతో దువ్వాడ శ్రీకాంత్

పలాస/మందస, జూన్ 29, మేజర్‌న్యూస్: శ్రీకాకు ళం జిల్లా పలాస నియోజ కవర్గం లో కేంద్ర మంత్రి వర్యులు కింజరాపు రామ్మో హన్ నాయుడుకి పలాసలో ఆదివారం మర్యాదపూర్వక కలయిక లో శుభాకాంక్షలు తెలుపుతున్న దువ్వాడ శ్రీకాంత్, పలాస దేశం కార్యకర్తలు.

రెడ్డిపల్లిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

పద్మనాభం, జూన్ 29, మేజర్‌న్యూస్: మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు ఆధ్వర్యంలో జిల్ల అందత్వ నివారణ సంస్థ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి రోగుల నుండి మంచి స్పందన లభించింది. దామోదరరావు ప్రారంభించిన ఈ శిబిరంలో శంకరపౌండేషన కంటివైద్య నిపుణులు జాక్సన్ 70మందికి కంటి వైద్య పరీక్షలు చేసారు. వీరిలో 30 మందిని కంటి ఆపరేషనకు ఎంపికచేసి తమ ఆసుపత్రి కి తరలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీరాములు పుప్పాల రమణ, మద్దిల వెంకటరావు, శంకర్ పౌండేషన్ కోఆర్డినేటర్ రాజు,ప్రసాదు పాల్గొన్నారు.

'ప్యారంఫస్ ప్లస్'ను విడుదల చేసిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్

విశాఖపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: భారతదేశపు సుప్రసిద్ధ వ్యవసాయ ఉత్పత్తుల సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ఈరోజు బెంగళూరులో నూతన మెగ్నీషియం-ఫోర్టిఫైడ్ కాంప్లెక్స్ గ్రేడ్ ఎరువు 'ప్యారంఫస్ ప్లస్'ని విడుదల చేసింది. కర్నాటక మరియు తమిళనాడులలోని కంపెనీ ఉన్నతాధికారులు మరియు కీలక డీలర్ల సమక్షంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ శంకరసుబ్రమణియన్ గారు ఈ ఉత్పత్తిని విడుదల చేశారు. 'ప్యారంఫస్ ప్లస్' ఎరువులో 16 శాతం నత్రజని, 20శాతం భాస్వరం మరియు 13శాతం సల్ఫర్‌తో పాటు అదనంగా 0.6శాతం మెగ్నీషియం ఉంటుంది. ఈ అదనపు మెగ్నీషియం కిరణజన్య సంయోగక్రియ, క్లోరోఫిల్ ఉత్పత్తిని పెంచుతుంది మరియు మొక్కల ఏపుగా పెరిగేందుకు దోహదపడుతూనే నాణ్యత మరియు దిగుబడి రెండింటి పరంగానూ మెరుగుదలకు తోడ్పడుతుంది. ఇది వైవిధ్యమైనది . వరి, పత్తి, మొక్కజొన్న, చెరకు, పప్పుధాన్యాలు, రాగులు, వేరుశెనగ, నూనెగింజలు మరియు కూరగాయలతో సహా అనేక రకాల పంటలకు నేల ద్వారా మరియు పిచికారీ చేయటం ద్వారా కూడా అందించవచ్చు. అదనంగా, ఇది తృణధాన్యాలు, చిక్కుళ్ళు, గడ్డ దినుసుల పంటలు,

పండ్లను అందించే మొక్కలు మరియు వివిధ ఉద్యానవన పంటలపై ఉపయోగించడానికి కూడా అనుకూలంగా ఉంటుంది, విభిన్న వ్యవసాయ పద్ధతులలో సమగ్ర పోషక మద్దతును అందిస్తుంది. ఆరు దశాబ్దాల వారసత్వంతో, అత్యంత విశ్వసనీయమైన ఎరువుల బ్రాండ్‌లలో ఒకటిగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో నమ్మకమైన బ్రాండ్ గా 'ప్యారంఫస్' ఆవిర్భవించింది. ప్యారంఫస్ గుళికలు సులభంగా జల్లబడతాయి. సీడ్ డ్రిల్ అప్లికేషన్ మరియు బ్రాడ్‌కాస్టింగ్ రెండింటికీ అనుకూలంగా ఉంటాయి. కొత్త ఉత్పత్తి మెగ్నీషియం పోషకం యొక్క ప్రయోజనాలతో ప్యారంఫస్ యొక్క బలాన్ని సమగ్రం చేస్తుంది మరియు వివిధ పంటలకు సమతుల్య ఫలదీకరణాన్ని అందిస్తుంది. బెంగళూరులో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో ప్యారంఫస్ ప్లస్‌ను ఆవిష్కరించిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్శంకరసుబ్రమణియన్ వివరాలు వెల్లడించారు

తాగునీరు అందించేందుకు కృషి
-మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గౌతు శిరీష
-తాగునీటి సమస్యపై సభ్యుల ప్రశ్నల పరంపర
-నీళ్లు నమిలిన అధికారులు

పలాస/మందస, జూన్ 29, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస అధికార, ప్రతిపక్ష పార్టీలనే తేడా లేకుండా మున్సిపాలిటీలో అన్ని వార్డులకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుని వెళ్లాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆకాంక్షించారు. పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించగా, ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా ఎమ్మెల్యే శిరీష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా తాగునీటి సమస్య వేదిస్తోందన్నారు. గత పాలకులు ఆఫ్ షోర్ రిజర్వాయర్ ఏర్పాటు చేస్తే అక్కడ్నుంచి మున్సిపాలిటీకి తాగునీటిని తీసుకురావచ్చని ప్రణాళికలు చేశారని అన్నారు. అయితే గత పాలకులు ఆఫ్ షోర్ నిర్మాణానికి అంత నిధులు ఇచ్చాం నిధులిచ్చామని ప్రగల్భాలు పలికారే తప్ప, ఒక్క ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదని వెల్లడించారు. ఇటీవల కలెక్టర్ తో సమావేశమైన సందర్భంలో ఈ విషయం స్పష్టమైనట్లు చెప్పారు. ఆఫ్షోర్ నిర్మాణానికి ఇంకా మూడేళ్ల సమయం పడుతుందని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటినందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో చచ్చి నీ అంశాలు 23 ఉండగా, అజెండాలో 16, టేబుల్ జెండాలో ఏడు అంశాలను పొందుపరిచారు. అయితే గత సమావేశాలకు భిన్నంగా ఈ సమావేశం కొనసాగడం గమనార్హం. అధికార ప్రతిపక్షం అనే తేడా లేకుండా తాగునీటి సమస్యపై సభ్యులంతా ముక్తకంఠంతో గొంతెత్తరు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో తన వార్డులో మాజీమంత్రి అప్పలరాజు తాగునీటి బోరును ఏర్పాటు చేసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకున్నారని, దాన్ని అడ్డుకుంటే తన సొంత నిధులతో తాగునీరు అందిస్తానని ఆయన ప్రకటించినట్లు గుర్తు చేశారు. అయితే ఆ సమయంలో తాగునీరు అందిస్తున్నామని మున్సిపల్ అధికారులు 15 లక్షల రూపాయలకు ఆమోదం కోసం కౌన్సిల్లో పెట్టడాన్ని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై అధికారులు స్పష్టతనివ్వకుండా పత్రికల్లో వచ్చిన అంశాలకు సంబంధం లేదని చెప్పారు. దీంతో సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ తీర్మానం నెంబర్ 847లో అప్పటి ఎమ్మెల్యే సొంత నిధులు ఇస్తున్నట్టు, కౌన్సిల్లో పెట్టినట్టు గుర్తు చేశారు. తన వార్డుకి ఒక్క ట్యాంకర్ కూడా రాలేదని, డోనర్ లిస్టును అందజేయాలని కోరారు. అలాగే పారిశుద్ధ్యం అంశానికి సంబంధించి కౌన్సిలర్ ఆశారాణి మాట్లాడుతూ తమ వార్డులో పారిశుద్ధ్యం లోపించిందని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది తక్కువ జనాభా ఎక్కువగా ఉండడంతో పారిశుద్ధ్య పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదని డి కనకరాజు సమాధానం ఇవ్వడంతో ఆమె నిట్టూర్చారు. గత ఏడు నెలలుగా ప్రతి కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావిస్తున్నప్పటికీ తీరు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి దీపాల నిర్వహణకు సంబంధించి కౌన్సిలర్లు పాపలు ప్రసాద్ రెడ్డి, జోగ త్రివేణి, ఆశారాణిలు మాట్లాడుతూ ఒక్క లైట్ కూడా వెలగడం లేదని చెప్పారు. ఇదిలా ఉండగా, ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ కౌన్సిల్ ఏర్పడిన సమయంలో వైసీపీ ప్రభుత్వమే అధికారంలో ఉందని, అప్పటి మంత్రి నిత్యం అభివృద్ధి మాత్రమే జపించారన్నారు. అయితే ప్రస్తుత సమావేశంలో ప్రతిపక్ష సభ్యులతో పాటు స్వపక్ష సభ్యులు కూడా ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోయాయని చెబుతుండడం ఆశ్చర్యానికి గురి చేస్తోందని నిట్టూ ర్చారు. అయితే తాను మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యల పరిష్కారానికి మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

ప్రజలు మెచ్చేలా పాలన అందిద్దాం
-పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేద్దాం
-మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బండారు

కే. కోటపాడు, జూన్ 29, మేజర్‌న్యూస్: ప్రజలు మెచ్చేలా,పార్టీలకతీతంగా అందరం కలిసి మాడుగుల నియోజకవర్గం కె. కోటపాడు మండలాన్ని మోడల్ మండలం గా తీర్చిదిద్దడానికి కృషి చేద్దామని మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శనివారం ఉదయం మండల పరిషత్ సమావేశ మందిరం లో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అధ్యక్షతనలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలోనే పార్టీలు చూసుకుందామని, గెలుపొందిన తర్వాత పార్టీలు పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా పని చేస్తూ అభివృద్ధి చేసుకుందామన్నారు. దీనికి సర్పంచులు, ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు సహకారం అందించాల్సి ఉందన్నారు. అలాగే రెండు నెలల్లోనే పెండింగ్ బిల్లు అన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ముఖ్యంగా నీటిపారుదల శాఖ, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు కావలసిన సౌకర్యాలు అన్ని కల్పిస్తూ, పెండింగు, లో ఉన్న బిల్డింగ్స్ అన్ని పూర్తి చేస్తామని చెప్పారు. దీనికి ముందు శాఖ లవారీగా ఒక్కొక్క అధికారిని పిలుస్తూ క్షుణ్ణంగా ఆయా శాఖలపై అడిగి తెలుసుకుంటూ ప్రశ్న వర్షం కురిపించారు.

దానికి ఆయా శాఖల అధికారులు సమాధానం ఇచ్చారు. తనకు ఉద్యానం, వ్యవసాయం మహా ఇష్టమని వాటిపై దృష్టి సారించి ప్రాధాన్యత ఇస్తూ మండలంలో డ్రాగన్ ఫ్రూట్స్ పంట పండించడానికి రైతులందరికీ రాయితీలు కల్పిస్తామని చెప్పారు. ఆ విధంగా ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని ఎమ్మెల్యే బండారు అన్నారు. ఇది ఇలా ఉండగా వచ్చే జనరల్ బాడీ సమావేశానికి ఏ ఒక్క మండల స్థాయి అధికారి తూచా తప్పకుండా హాజరు అవ్వాలని సమావేశంలో పాల్గొన్న సర్పంచులు ,ఎంపీటీసీ లు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిందేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పట్నాయక్. తాసిల్దారు జె. ఈశ్వరమ్మ, ఉప తహసిల్దార్ రమేష్. ఎంపీటీసీలు, సర్పంచులు .తదితరులు పాల్గొన్నారు.

విసిసిఐ నూతన కమిటి ఎన్నిక

విశాఖపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్: చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ (విసిసిఐ) 29 జూన్ 2024న వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించింది. ప్రస్తుత ఆఫీస్ బేరర్ల బృందం పదవీకాలం ముగిసిన అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎస్ ఎమ్ రెనర్జీకి చెందిన ఎమ్.సుదర్శన్ స్వామి నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. గ్రాండ్ సెంట్రల్ హోటల్‌కి చెందిన రవి గోడే ఉపా ధ్యక్షుడుగా, పి రాజేష్ పి బి ఎల్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత కార్యదర్శిగా మరియు స్ప్రింట్ ఎక్సుపోర్టు అధినేత పవన్ గుంటూరు కోశాధికారిగా ఎన్నిక కాబడ్డారు. ఈ నూతన కమిటి 2024 నుండి 2026 వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా సుదర్శన్ స్వామి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండోసారి అధ్యక్షుడిగా నన్ను ఎన్ను కొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తను రాబోయే రోజులలో చేయ బోయే ప్రణాళికలను వివరించాడు. రాబోయే ఏడాదిలో విసిసిఐ ని మరింత శక్తివంతంగా తీర్చు దిద్దుటకు క్రుషి చేస్తుంది అని అన్నారు. విసిసిఐ సభ్యులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వంతో సన్నిహితంగా కలసి పనిచేస్తుందని మరిన్ని నగర వాసులకు మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు వైజాగ్‌కు పెట్టుబడులు, సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను నివారణ కు క్రుషి చేస్తామని

అన్నారు వ్యాపారం మెలుకువలు, క్రుత్రిమ మేధ ను కూడా వినియోగించి సభ్యుల కి మరింత చేరువయ్యేలా కార్యక్రమాలను తీర్చిదిద్దడంతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలను కూడా చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా తెలియ జేశారు.

తోటపల్లి ఆలయానికి పూర్వ వైభవం తీసుకువస్తా
-కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వెల్లడి
-ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి ఎమ్మెల్యే జగదీశ్వరి

గరుగుబిల్లి, జూన్ 29, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వర స్వామి ఆలయముకు పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి అన్నారు. తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవార్లను శనివారం దర్శించు కున్న అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడారు. తోటపల్లి దేవస్థానంను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు నిమిత్తం జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని ఈసందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న పలు అభివృద్ధి పనులు పూర్తయ్యేలా నిధులు మంజూరుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో తోటపల్లి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి వి సూర్య నారాయణ, స్థానిక సర్పంచ్ ఆవాల సింహాచలము, తెలు గుదేశం పార్టీ నాయకులు ద్వారపురెడ్డి సత్య నారాయణ (సత్తిబాబు), మర్రాపు పురుషోత్తం నాయుడు, అక్కేన మధుసూద నరావు, అంబటి తవిటినాయుడు (రాంబాబు), కోట భరత్ కుమార్ (సుమన్) మరడాన సింహాచలం నాయుడు, ముదిలిబాబు విజయవాంకుశము, డొంకాడ రామకృష్ణ , ఆర్నిపల్లి గంగాధర నాయుడు, తదితరులు పాల్గొ న్నారు.

రైతులకు ఈ సిజన్‌లోనే సాగునీరు
పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస/మందస, జూన్ 29, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం రైతు లకు ఈ సిజన్ లోనే సాగునీరు అందించేందుకు యుద్ధప్రాతిపదికన లింగాలపాడు దగ్గర 60 ఆర్ జంగల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించారు ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజా సంక్షేమ కోరే ఈ ప్రభుత్వం ఎప్పుడు రైతులు అండగా ఉంటదని అన్నారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ పువ్వులు మార్కెట్ బహిరంగ వేలం
1కోటి 27 లక్షల 998 రూపాయలు

అనందపురం, జూన్ 29, మేజర్‌న్యూస్: శనివారం ,వేములవలస పంచాయతీపరిధిలో జిల్లాపంచాయతీ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేలం వేయడం జరిగింది ఎన్నికల ప్రక్రియ నేపథ్యంలో ఈసారి వేలం తొమ్మిది నెలలకు మాత్రమే ఖరారు చేశారు. వేలంపాటలో వేములవలస పంచాయతీకి చెందిన ఎన్ని శంకర్రావు 1 కోటి 27 లక్షలు 998 రూపాయలకు సీల్ కవర్ టెండర్ ద్వారా వేలాన్ని దక్కించుకున్నారు. గత సంవత్సరం 12 నెలలకు ఒక కోటి 54 లక్షలు జిఎస్టి లేకుండా నిర్వహించిన వేలం ఈసారి అదనంగా 18 శాతం జీఎస్టీ ఉండడంతో పాటదారులు కొంతమేర అభ్యంతరం చేసినప్పటికీ డిపిఓ వేలం దారులకు వివరణ ఇచ్చారు. బహిరంగ వేలంలో నలుగురు , ఫీల్ కవర్ టెండర్ ద్వారా నలుగురు ఈ వేలంలో పాల్గొన్నారు. వచ్చే 2025 మార్చి 31 వరకు మార్కెట్ వేలం దారుడు ఆశిలు వసూలు చేసుకోవచ్చని తెలిపారు. డీడీలు ద్వారా 44 లక్షల రూపాయలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాసరావు, ఈ ఓ పి ఆర్ డి రామారావు, కార్యదర్శులు నర్సింగరావు ,బాబి, రమేష్, సర్పంచ్ లంక కొండమ్మ , ఉపసర్పంచ్ జ్ఞానేశ్వర్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుకి ఘనసన్మానం

ఆనందపురం, జూన్ 29, మేజర్‌న్యూస్: ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన బుడ్డెపు శ్రీనివాసరావు గారికి శనివారం ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమే విరామం అని జీవితానికి కాదన్నారు. అన్ని వృత్తులలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. 1986లో ఉపాధ్యాయుని వృత్తిలో ప్రవేశించిన శ్రీనివాస్ రావు విశేష సేవలు అందించి భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఎనలేని సేవలను అందించారన్నారు. 2021లో ఆనందపురం జడ్పీ హైస్కూల్లో ప్రధానోపా ధ్యాయు లుగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేయడం, ఇంత ఘనంగా సన్మానం పొందడం తమకు ఆనందాయకమన్నారు ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు ఎస్.వి.మహేష్ సన్మాన గ్రహీత శ్రీనివాసరావు గారి జీవిత విశేషాలను సన్మాన పత్రంతో విశేషంగా వర్ణించి సమావేశంలో తెలియజేశారు ఈ అనందపురం మాజీ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చందక సూరిబాబు ,స్వచ్ఛంద సేవకులు కొట్యాడ సత్యమూర్తి ఎంపీటీసీ కొట్యాడ రమాదేవి రెడ్డి బాబు, ఉపాధ్యాయులు కేజియా,భాస్కరరావు ,సత్యనారాయణ, మహేష్, రాంప్రసాద్ శంకర్రావు,ముత్యాల నాయుడు మొదలైన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

నియోజవర్గంలో పరామర్శించిన
పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస/మందస, జూన్ 29, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లో ఇటీవల మృతి చెందిన మందస మండలం పోత్తంగి లో కొన జగన్నాథం, సిరిపురంలో కంసు దమయంతి కుటుంబాన్ని ,బహడపల్లి లో అనారోగ్యంతో బాధపడుతున్న సాలిన జగన్ నాయకులు పరామర్శించిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మండల తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు పంపిణీ
-ఎంపీడీవో పైల సూర్యనారాయణ వెల్లడి
-ఒకటవ తేదీన పింఛన్లు పంపిణీ ప్రారంభం

గరుగుబిల్లి, జూన్ 29, మేజర్‌న్యూస్: ఎన్ టి ఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఒకటవ తేదీన గ్రామ సచివాలయాల సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బందితో ఆయా గ్రామాల్లో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేపట్టనున్నామన్నారు. ప్రతి ఉద్యోగికి యాభై పింఛన్లు మేర పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఒకటవ తేదీన శత శాతం పంపిణీ జరిగేలా తగు చర్యలు చేపడు తున్నామన్నారు. చినగుడబ , గరుగు బిల్లి, గొట్టివలస, కొత్తూరు , నాగూరు , పెద్దూరు, రాయిందొ రవలస, రావుపల్లి ,రావివలస, సంతోషపురం, తోటపల్లి, ఉద్దవోలు, ఉల్లిభద్ర, గ్రామ సచివాలయాల పరిధిలో దాదాపు 8367 ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.